శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

రాష్ట్ర హోం శాఖ మంత్రితో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి భేటీ

నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ హోం శాఖ మంత్రి వంగలపూడి అనితతో నెల్లూరు రూరల్ టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా హోం మంత్రిని వంగలపూడి అనితను సత్కరించి జ్ఞాపికను అందజేశారు. గత వైసిపి ప్రభుత్వంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో టిడిపి నేతలు, కార్యకర్తలపై నమోదు చేసిన అక్రమ కేసులకు సంబంధించి ఆయన హోం మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. వాటిని వెంటనే ఎత్తివేయాలని కోరారు.

టిడిపి కార్యకర్తలతో సమావేశమైన ఎమ్మెల్యే

అల్లూరు, సెప్టెంబరు 17 ప్రభాతవార్త అల్లూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలతో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలం లోని అన్ని పంచాయతీలలో వున్న సమస్యలను గుర్తించి ఆ పనులు పూర్తయ్యేంత వరకు ప్రయత్నం చేయాలన్నారు. మండలంలో అభివృద్ధి పనులు చేసేందుకు ఎప్పుడు ముందుంటానన్నారు. రోడ్ల సమస్య గురించి ఎమ్మెల్యే దృష్టికి నాయకులు, కార్యకర్తలు తీసుకురాగా ఇస్కపల్లి నుండి రాజుపాళెం వరకు తారురోడ్డును, అదే విధంగా మండలంలోని అన్ని గ్రామాలకు రోడ్లను వేసేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయంగా మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు బీద గిరిధర్, బండి శ్రీనివాసులురెడ్డి, రామిశెట్టి కృష్ణచైతన్య, బండి అమర్‌రెడ్డి,అలగర రమణయ్య,నెల్లూరు నిరంజన్‌రెడ్డి, అంబటి రాజేంద్ర, కావలి జగన్మోహన్‌రావు, రాచూరు శ్రీను, ఎర్రటపల్లి శేఖర్‌రెడ్డి, రుద్ర య్య, ఆట తిరుమల, తోట శ్రీహరి, తోట శీనయ్య, మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

హసన్ ముప్రిఫ్‌ను కలిసిన అబ్దుల్ అజీజ్

నెల్లూరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త-వైద్యం తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనానికి విచ్చేసిన మహారాష్ట్ర వైద్య విద్య, ప్రత్యేక సహాయ శాఖల మంత్రి వర్యులు హసన్ ముప్రిఫ్‌ను తిరుపతి కరకంబాడి రోడ్డులో గల బీవీఆర్ గెస్ట్ హౌస్ నందు తెలుగుదేవం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హసన్‌ను అబ్దుల్ అజీజ్ శాలువా పుష్పగు చ్ఛంతో సత్కరించారు. వారితో పాటు జాఫర్ షరీప్, మైనుద్దీన్, సాబీర్ ఖాన్, మైజుల్లా హుస్సేని, రియాజ్ తదితరులు ఉన్నారు.

వరద బాధితులకు గీతాంజలి రూ. 2 లక్షల వితరణ

కోవూరు, సెప్టెంబరు 17 ప్రభాతవార్త : విజయవాడలో ఇటీవల వరదల కారణంగా పూర్తిగా దెబ్బతిన్న బాధితులను తమవంతుగా ఆదుకునేందుకు గీతాంజలి ఇవజనీరింగ్ కళాశాల ముందుకు వచ్చింది. ఈ మేరకు మంగళవారం కళాశాల కార్యదర్శి ఎన్. సుధాకర్‌రెడ్డి రూ. 2 లక్షల చెక్కును రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణకు మంత్రి నివాసంలో అందజేశారు. మాట్లాడుతూ తమ కళాశాల విభాగాధిపతులు, అధ్యాపక బృందం , సిబ్బంది, విద్యార్థులు కలిసి లక్ష రూపాయలు సేకరించారని, కళాశాల యాజమాన్యం మరో లక్ష కలిపి మొత్తం రెండు లక్షల రూపాయలను చెక్కు రూపంలో మంత్రికి అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుధాకర్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.

ఈ నెల 20వ తేదిన డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా

కోవూరు, సెప్టెంబరు 17 ప్రభాతవార్త : కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ నేతాజీనగర్‌లో ఉన్న వేకైఆర్‌అండ్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 20వ తేది ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, సీడాప్ సంయుక్తంగా మెగా జాబ్‌మేళాను నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని వైకేఆర్‌అండ్‌కే డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీప్రసూన అన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించే ఈ జాబ్‌మేళాలో కేఎల్ గ్రూప్ అమేజాన్, అమర్‌రాజా బ్యాటరీస్, ఏరియో వింగ్ ప్రైవేట్ లిమిటెడ్ తదితర కంపెనీలకు సంబంధించి ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న 10వ తరగతి నుంచి డిగ్రీ , ఐటీఐ, డిప్లమా చదివిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ సదావకాశాన్ని ఉపయో గించుకోవాలన్నారు. ఈ జాబ్‌మేళాలో పాల్గొనేవారు తమ రెజ్యూమ్‌తో పాటు ఆధార్, కార్డు, బయోడేటా జెరాక్స్ తీసుకొని రావాలన్నారు. మరిన్ని వివరాలకు 6301529271 , 9704510793 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

ఇండియా బుక్ ఆఫ్ రికార్డును సాధించిన గోమతి నారాయణ విద్యార్థి

నెల్లూరు, సెప్టెంబరు17 ప్రభాతవార్త-విద్య నగరంలోని స్థానిక గోమతి నారాయణ సిబిఎస్ఈ పాఠశాలలో 2వ తరగతి చదువుతున్న షేక్.మీరాజ్ అమన్ చేసిన ప్రాజెక్టుకు గాను ఇండియా బుక్‌ఆఫ్ రికార్డు అవార్డును సొంతం చేసుకున్నాడు.ఈ సందర్భంగా స్థానిక పాఠశాలలో విద్యార్థికి అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. నారాయణ విద్యాసంస్థల ఎజిఎం రవివర్మ మాట్లాడుతు తమ విద్యార్థి అమన్ చేసిన తృణధాన్యాలు,వాటి ఆవశ్యకత, ప్రాముఖ్యత అనే ప్రాజెక్టుకు ఆ అవార్డు దక్కటం సంతోషంగా ఉందన్నారు. ప్రతి విద్యార్థి అమన్‌ను ఆదర్శంగా తీసుకుని రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఆదిశేషయ్య, ప్రిన్సిపాల్ వెంకట సుధీర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

డీజే సౌండ్ తగ్గించండి అన్నందుకు ....ఆర్యవైశ్య మహిళలపై దాడి

జిల్లా వ్యాప్తంగా దాడిని ఖండించిన ఆర్యవైశ్య సంఘం

సంగం సెప్టెంబర్ 17 ప్రభాతవార్త మండల కేంద్రమైన సంగంలో వినాయక ఉత్సవంలో ఇంట్లో పసిబిడ్డలు ఉన్నారు. డీజే సౌండ్ తగ్గించండి అన్నందుకు కొంతమంది యువకులు మద్యం సేవించి మహిళలను విచక్షణా రహితంగా కొట్టిన సంఘటన మండ లకేంద్రమైన సంఘంలో చోటు చేసుకుంది.బాది తులు కధన మేరకు సంగం తూర్పు వీధికి చెందిన వినాయకుడి గ్రామోత్సవం శివాజి సెంటర్‌కి రాగానే అక్కడి మహిళలు ఇంట్లో హార్ట్ పేషెంట్ ఉన్నారు.... పసిబిడ్డలు ఉన్నారు. సౌండ్ తగ్గించండి అన్నందుకు యువకులు మూకుమ్మడిగా వ్యాపార వర్గాలకు చెందిన ఆర్యవైశ్య మహిళలు సరాబు కిన్నెర,నీరజ, కోకిల అనే మహిళలును విచక్షణ రహితంగా కొట్టడం జరిగింది.కనీసం చిన్న బిడ్డ తల్లి అని కూడా చూడకుండా కొట్టడం జరిగిందని బాధితులు కన్నీటి పర్యంతం తెలిపారు. గాయాలైన మహిళలను వెంటనే వైద్యశాలకు తరలించారు. తొమ్మిదిమందిపైన కేసులు పెట్టడం జరిగిందని పోలీసులు తెలిపారు.

ఆర్యవైశ్య మహిళలుపైన దాడి చేయడం హేయమైన చర్య డిజె సౌండ్ తగ్గించమని అడిగినందుకు ఆర్యవైశ్య మహిళలను విచక్షణా రహితంగా కొట్టి వారిని కఠినంగా శిక్షించాలని జిల్లా వ్యాప్తంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు. దీని విషయం జిల్లా ఎస్పీకి తెలియజేయడం జరిగిందని, అలాగే మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళడం జరిగిందని ఆర్యవైశ్య నేతలు తెలిపారు. హోంమంత్రి దృష్టికి,రాష్ట్ర ఆర్యవైశ్య నాయకులు దృష్టికి తీసుకొని వెళతామని, మహిళలపైన దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించే వరకు పోరాడతామని అన్నారు.

19న ఆర్టీసీలో ఖాళీ స్థలాల లీజు పై అవగాహన కార్యక్రమం

నెల్లూరు, సెప్టెంబరు17 ప్రభాతవార్త-విద్య తమ సంస్థ నెల్లూరు రీజియన్ పరిధిలోని ఖాళీ స్థలాల లీజుకు సంబంధించి ఈనెల 19న అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని రాష్ట్ర ప్రజా రవాణా శాఖ ఆర్ఎం విజయరత్నం మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. బచ్చిరెడ్డి పాలెం బస్టాండులోని 355.5 చదరపు గజాల స్థలం, ఆత్మకూరు బస్‌స్టేషన్‌లోని 5450 చదరపు గజాల స్థలానికి ఈనెల 30 టెండర్ ప్రక్రియ నిర్వహించనున్నామన్నారు. ఇందులో పాల్గొన దలచిన అవుత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవగాహన కల్పించేందుకు 19న ఉదయం 11 గంటలకు నెల్లూరు ప్రధాన బస్టాండ్‌లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

వైభవంగా పల్లకి సేవ

కోవూరు , సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళ వారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

2.0 పథకం కింద ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలను వెంటనే పూర్తి చేయండి

నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త నెల్లూరు జిల్లాలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ 2.0 పథకం క్రింద ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం భారత ప్రధాన మంత్రి ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్‌లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పతకం క్రింద నిర్మించిన గృహాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. నెల్లూరు కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫిరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కార్యక్రమం కింద నిర్మించిన 2 వేల 573 గృహాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించారు. జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కార్యక్రమం కింద 11 మండలాలలో 60 మంది లబ్ధిదారులకు గృహాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. కొత్తగా ప్రధానమంత్రి అవాస్ యోజన కార్యక్రమం క్రింద 56 మంది లబ్ధిదారులకుగృహ నిర్మాణ మంజూరు పత్రాలు పంపిణీ చేశామన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ కార్యక్రమం 2.0 కింద కొత్తగా లబ్ధిదారులను గుర్తించి క్రొత్త ప్రతిపాదనలు విధివిధానాలను ప్రధానమంత్రి వర్చువల్‌గా విడుదల చేశారన్నారు. జిల్లా ప్రధానమంత్రి ఆవాస్ యోజన కార్యక్రమం క్రింద గృహాలు నిర్మించుకున్న లబ్ధిదారులకు ఇంటి తాళాలను లబ్ధిదారులకు కలెక్టర్ అందజేశారు. గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ దయాకర్, టిడ్‌కో ఎస్.ఇ. జాన్ సైమన్, కావలి గృహ నిర్మాణ శాఖ ఇఇ మాధవ రావు, డిఇఇ డి. వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు మాధవయ్య, రామారావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ నివేశ స్థలం లక్ష్యం : ఎమ్మెల్యే కాకర్ల

వింజమూరు,సెప్టెంబర్17ప్రభాతవార్త: దేశంలోని పేదలందరికీ ప్రధానమంత్రి ఆవాస్‌యోజన గ్రామీణ సేవా పథకం ద్వారా ఇంటిని నిర్మించాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్రమోడి పిఎంకెవై గ్రామీణ్ స్కీమ్‌ను చేపట్టారని తద్వారా ప్రతి పేదవాడి సొంత ఇంటి కల నెరవేర నుందని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. మంగళవారం ప్రధాని మోడి జన్మదినాన్ని పురస్కరించుకొని మండలంలోని బొమ్మరాజు చెరువు గ్రామంలో నిర్మించిన ప్రధానమంత్రి ఆవాస్‌యోజనా నివాసాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ముందుగా టిడిపి జిల్లా కార్యనిర్వాహ కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే బొమ్మరాజు చెరువుకు వస్తున్న సందర్భంగా మేళతాళాలతో ఆహ్వానించారు. అనంతరం నూతనంగా నిర్మించిన నివాసాన్ని ప్రారంభించారు. అనంతరం బిజెపి నేతలతో కలసి పుట్టినరోజు కేక్‌ను కట్‌చేసి పంచిపెట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడి నాయకత్వంలో దేశం మరింత అభివృద్ధి చెందిందని మరింతగా కీర్తి ప్రతిష్టలు పెరగనున్నాయన్నారు. ప్రపంచ దేశాల్లో ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచిన ప్రధానిగా నరేంద్రమోడికి సముచిత స్థానం ఉందన్నారు. ప్రధానమంత్రి సబ్‌కా వికాస్ ద్వారా నియోజకవర్గంలో 2297 ఇళ్ళు మంజూరు చేశారని అందులో వింజమూరు మండలంలో 416 ఇళ్ళు మంజూరై వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్నాయన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో 167 ఇళ్ళు పూర్తయ్యాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నూతనంగా హౌసింగ్ స్కీమ్‌ను ప్రవేశపెట్టారన్నారు. నియోజకవర్గానికి అత్యధిక ఇళ్ళు మంజూరయ్యేలా కృషి చేస్తానన్నారు. రాష్ట్రాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రోత్సాహంతో ముఖ్యమంత్రి మరింత అభివృద్ధి చేస్తారన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి, బిజెపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కదిరి వెంకటరంగారావు, జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పులిచర్ల వెంకటనారాయణరెడ్డి , మండల బిజెపి అధ్యక్షుడు డేగా మధుయాదవ్, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి, యువ నాయకులు గణపం సుదర్శన్‌రెడ్డి, సొసైటీ మాజీ చైర్మెన్ జూపల్లి రాజారావు, వనిపెంట సుబ్బారెడ్డి, నాయకులు పాములపాటి మాల్యాద్రి, గాలి నరసపనాయుడు, కొండపల్లి వెంకటేశ్వర్లు, గురుజాల వాసునాయుడు, సర్పంచ్ నల్లగొండ్ల సుజన, ఎంపిటిసి మెంబర్ యాకసిరి భవాని, హౌసింగ్ డిఇ ప్రసాద్, ఎఇఫిరాన్,వర్క్‌ఇన్స్‌పెక్టర్లు,టిడిపినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుందాం- ఆరోగ్యంగా బతుకుదాం

కందుకూరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త స్వచ్ఛ తహి సేవ కార్యక్రమంలో భాగంగా కందుకూరు పట్ట ణంలో మంగళవారం సాయంత్రం భారీ ర్యాలీ జరిగింది. మున్సిపల్ కార్యాలయం వద్ద సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ జెండా ఊపి ర్యాలీ ప్రారంబించారు. అక్కడ నుండి పోస్టాఫీసు సెంటర్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ వరకు జరిగిన ర్యాలీకి ముఖ్య అతిధిగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు ని చ్చారు. పట్టణ ప్రజలు తమ తమ ఇళ్లను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని తద్వారా కందుకూరు మున్సిపాలిటీ మంచి పేరు తీసుకురావాలని కోరారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యాలు బాగుంటాయని అన్నారు. 2014 -19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం పాలనలో గ్రామాలు పట్టణాల్లో పారిశుధ్యం, స్వచ్ఛ వాతావరణం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు, చెత్త నుండి సంపద తయారీ కోసం షెడ్లు, నాడెప్ తొట్లు బారీగా నిర్మించారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో అంతకమించిన ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. సబ్ కలెక్టర్ శ్రీ పూజ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేలా అక్టోబర్ 2 వరకు వార్డులు, పల్లెల్లో ర్యాలీలు సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా పారిశుధ్యంపై ప్రత్యేకంగా శ్రద్ద తీసుకునేలా అధికారులు, ప్రజాప్రతినిధులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ప్రజలంతా ఈ కార్యక్రమానికి సహకరించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్ మున్సిపల్ కమీషనర్ కలిసి ప్రభుత్వ ఏరియా వైద్యశాలలోని డయాలసిస్ సెంటర్‌ను తనిఖీ చేసి రోగులకు అందుతున్న ట్రీట్మెంట్ గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు చిలకపాటి మధు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, చదలవాడ కొండయ్య, వడ్డెళ్ళ రవిచంద్ర ఇంకా పలువురు నాయకులు పాల్గొన్నారు.

విజయవాడ వరద బాధితులకు జెనెక్స్ విద్యాసంస్థల చేయూత

నెల్లూరు,సెప్టెంబరు17 ప్రభాతవార్త-విద్య ఇటీవల ప్రకృతి వైపరిత్యానిగురై,తీవ్రమైన వదరలో నిండా మునిగి అల్లాడుతున్న విజయవాడ వాసులను ఆదుకునేందుకు నగరంలోని స్థానిక జెనెక్స్ విజన్ విద్యాసంస్థల చైర్మన్ ఎన్.వెంగళరెడ్డి, డైరెక్టర్ పి. కొండలరావులు ముందుకు వచ్చారు. మంగళవారం నగరంలోని స్థానిక కళాశాల ప్రాంగణంలో విక్రమసింహపురి యూనివర్శిటీ వైస్‌ఛాన్సిలర్ ఆచార్య సారంగం విజయభాస్కర్‌రావు చేతుల మీదుగా జెనెక్స్ విద్యాసంస్థలు, అధ్యాపకులు, వారి విద్యార్థుల వద్దనుండి సేకరించిన 446000 వేల విలువ చేసే నిత్యావసరాలైన బియ్యం, పప్పులు, వంట సామాగ్రితోపాటూ దుస్తులను ప్యాక్‌చేసిన వాహనాన్ని విజయవాడకు పంపిచారు. ఈ సందర్భంగా జెనెక్స్ విద్యాసంస్థల నిర్వాహకులు మాట్లాడుతు ఇటీవల కాలంలో ఎన్నడూ కనీ వినీ ఎరుగని రీతిలో విజయవాడ జల ప్రళయానికి అతలాకుతలమైందన్నారు. బారీ వరదలతో ప్రజలు అల్లాడి పోయారని, తినడానికి తిండి లేక, తాగటానికి నీరు లేక , విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగి, ఇండ్లు , వాహనాలు పూర్తిగా నీటిలో మునిగిపోయి సర్వం కోల్పోయి దిక్కుతోచని స్థితిలో కొట్టు మిట్టు టాడుతున్నారన్నారు.వీరిని ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బాధితులను ఆదుకునేందకు తమ వంతుగా రూ.4.5 లక్షల విలువ చేసే సామాగ్రిని అ పాంత్రానికి పంపించటం జరిగిందన్నారు. ఇందులో విఎస్‌యూ అధికారులు పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్‌లో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు తాము ఎల్లపుడు సిద్దంగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డిజిఎం, ఏజిఎం, డీన్స్,ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీగోపాలకృష్ణయ్యస్కూల్ చిన్నారుల వితరణ 25 వేలు

బుచ్చి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లోని విద్యార్థులు విజయవాడ వరద బాధితులక కోసం 25 వేల రూపాయాలు వసూలు చేసి ఎంఇఒ దిలీప్‌కుమార్‌కి అందజేశారు.ఈ మొత్తాన్ని అపస్మా జిల్లా అధ్యక్షులకు అందజేశారు. జిల్లా మొత్తం కలిపి ముఖ్యమంత్రి సహాయనిధికి ఇవ్వాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో కష్టపడ్డ చిన్నారులను ఆయన అభినందించారు. ఈకార్యక్రమంలో 1000 రూపాయాలు పైన వసూలు చేసిన విద్యార్థులకు ఎంఇఒ ప్రశంసాపత్రాన్ని చిన్ని గిప్ట్ అందజేశారు. విద్యార్థులలో సేవా భావాన్ని నింపడం ద్వారా వారు భవిష్యత్తులో ఇతరులకు సహాయపడాలని ఒక మంచి ఆలోచన వస్తుందని అన్నారు.ఈకార్యనరకమంలో కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్, ఫ్రిన్సిపల్ సురేఖ, ఉపా ధ్యాయులు అమీర్,గిరిజ, అనిత, ఆమనీ,విజయలక్ష్మీ, వెంకటలక్ష్మీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా భారత ప్రధాని నరేంద్రమోడి జన్మదిన వేడుకలు

బుచ్చి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం బిజెపి నగర అధ్యక్షులు రామిశెట్టి మోహన్‌బాబు ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 74 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వ హిం చారు. ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు రొట్టెలు పంపిణి చేశారు. బిజెపి జిల్లా కార్యదర్శి కాసా శ్రీనివాసులు, మహిళా మోర్చ జిల్లా ఉపాధ్యాక్షురాలు ఆలూరు నాగవేణి, జిల్లా కార్యవర్గ సభ్యులు మాచవరం శ్రీనివాసులు, బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీ మహిళా మోర్చ అధ్యక్షురాలు జలపల్లి రవణమ్మ, మున్సిపాల్టీ బిజెపైఎం మండల అధ్యక్షులు గోలి సురేంద్ర, కార్యదర్శి కోణం శ్రీనివాసులు, పామూరు శ్రీనివాసులు పాల్గొన్నారు.

కోనలో శాస్త్రోక్తంగా స్వామి వారి పవిత్రోత్సవాలు

పెంచలకోన(రాపూరు),సెప్టంబరు17ప్రభాతవార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారికి నిర్వహిస్తున్న పవిత్రోత్సవాలను ఆలయ అర్చక స్వాములు వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నారు.పవిత్రోత్సవాలలో మంగళవారం ఉదయంచతుస్థానార్చన,వేద దివ్య ప్రబంధ పారాయణాలు,విశేష హోమాలు నిర్వహించారు. సాయంత్రం చతుస్థానార్చన,వేద,దివ్య ప్రబంధ పారాయణాలు నిర్వహించి, స్వామి వా రికి విశేష హోమాలు నిర్వహించారు. అనం తరంశ్రీ ఆదిలక్ష్మీ, చెంచులక్ష్మీ సహిత శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారిని పలు రకాలైన పుష్పాలతో శోభాయమానంగా అలంకరించి తిరుచ్చిపై వుంచి ప్రాకారోత్సవం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి,అమ్మవార్లను దర్శించుకోని పూజలు నిర్వహించారు. ఆలయ ఉపకమీషనర్ కె.విజయసాగర్ బాబు,ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారా యణ,ప్ర ధానార్చకులు రామయ్య స్వామి,పెంచలయ్య స్వామి,అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, నాగరాజు స్వామి, వర్ధన్ స్వామి, వినోద్ స్వామి, వేదపండితులు,ఉభయకర్తలు,ఆలయ సిబ్బంది,పెద్ద ఎత్తు న భక్తులు పాల్గొన్నారు.

కోనలో హుండీల లెక్కింపు ద్వారా శ్రీవారికి రూ.1,28,42,233 రాబడి

పెంచలకోన(రాపూరు), సెప్టంబరు17ప్రభాతవార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి భక్తులు హుండీలలోసమర్పించిన కానుకల ద్వారా రూ.1,28,42,233 రాబడి వచ్చినట్లు ఆలయ డిప్యూటీ కమీషనర్ కె. విజయ సాగర్ బాబు తెలిపారు.స్వామి వారి హుండీ లెక్కింపు కార్యక్రమం స్వామి వారి ఆస్థానమండపంలో నిర్వహించారు.జూన్ 18వ తేది నుండి సెప్టంబరు 17 వరకు మొత్తం 90 రోజులకు గాను స్వామి వారికి భక్తులు హుండీలోసమర్పించిన కానుకల ద్వారా రూ.1,22,52,342 రాబడి వచ్చినట్లు తెలిపారు.అన్నదాన సత్రంలో వున్న హుండీ ద్వారా రూ. 5,89,891 రాబాడి రాగా మొత్తం కలిపి.రూ.1,28,42,233 ఆదాయం వచ్చిందన్నారు.

అంతే కాకా మిక్సిడ్ బంగారు ఆభరణాలు 003.375.000గ్రాములు,మిక్సిడ్ వెండి ఆభరణాలు కెజి 005.600.000గ్రాములు, విదేశి కరెన్సీ యూఎస్ఎ 1 డాలర్లు 4,5 డాలర్లు 1, ఆస్ట్రేలియన్ డాలర్‌లు 5.2,సౌది ఆరేబియన్ రియాల్స్ 1.1,రియాల్స్ 5.1,,రాయల్స్ 100.1, సింగపూర్ డాలర్స్ 2.3,సింగపూర్ డాలర్స్ 5.1, ఒమన్ రియాల్ 1/2.11, బైస్ 100.17, క్వాటర్ రియాల్స్ 100.1,నేపాల్ రూపాయి10.1, కూవైట్ దినార్‌లు 1/4.5,1/2.

విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందుల పంపిణీ

నెల్లూరు,సెప్టెంబరు17 ప్రభాతవార్త-విద్య : జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం నగరంలోని స్థానిక సుంకువెంగన్న మున్సిపల్ పాఠశాలలో జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో నులిపురుల నివారణ మందులన పంపిణీ చేశారు. ఈ సందర్భగా జిల్లా వైద్యాధి కారి డాక్టర్ పెంచల య్య, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావులు మాట్లాడుతు రెండు సంవత్సరాల లోపు పిల్లలకు నులిపురుగులను నివారించేందుక ఆల్బెండజోల్ 200ఎంజీ మాత్రను, 3నుండి 19 సంవత్సరాల లోఉ విద్యార్థులకు 400 ఎంజి మాత్రలను మదా ్యహ్నం బోజనం తరువాత వేయ్యాలన్నారు. అలాగే విద్యార్థులు పరిశుభ్రంగా ఉండాలన్నారు. బోజనానికి ముందు, తరువాత, చేతులు కడ్డుకోవాలని, చేతివేళ్లను ఎప్పటి కప్పుడుకత్తిరించుకోవాలన్నారు. సమగ్రశిక్ష అధికారిణి ఉషా, పాల్గొన్నారు.

పబ్బులేటి పల్లి పంచాయితీలో వీది లైట్లు,బోర్లు ఏర్పాటు

సీతారామపురం సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : సీతారామపురం మండలంలోని పబ్బులేటిపల్లి పంచాయితీలో సర్పంచ్ మద్దినేని ఆదినారాయణ ఆధ్వర్యంలో పం చాయితీలోని అన్ని గ్రామాలలో ఎల్ఇడి వీధిదీపాల మరమ్మత్తులు మరియు అత్యంత కరువు ప్రాంతంలో నీటి సమస్య తీర్చుటకు కొత్తగా బోర్లను ఏర్పాటు చేస్తు పంచాయి తీ అభివృద్ధికి ఎంతగానో సహాయపడుతునుటువంటి సర్పంచ్‌కి ప్రజలు దన్యవాదాలు తెలుపుతున్నారు.ఈకార్యక్రమంలో నాయకులు బక్కయ్య,పంచాయితీ కార్యదర్శి పి రవీంద్ర, గ్రామస్తులు పాల్గోన్నారు.

ఘనంగా జరిగిన ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

కావలి, సెప్టెంబరు 17 ప్రభాతవార్త : భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడు కలు బిజెపి కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘ నంగా జరిగాయి. కావలి ఏరియా వైద్యశాలలో రోగులకు, బాలింతలకు మంగళవారం పోషకా హారం అందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంచర్ల మురళికృష్ణనాయుడు, పట్టణ అధ్యక్షుడు కుట్టుబోయిన ప్రహ్లాదనందలు మాట్లాడారు. రామజన్మభూమిలో రామమందిర నిర్మాణం, ద్వారకాలో స్కై్ర డైవ్, లక్షద్వీప్‌ను పర్యాటక కేంద్రంగా చేయడం, జీ 20 సదస్సులను విజయవంతంగా నిర్వహించడం, రష్యా,ఉక్రేయిన్ యుద్దాన్ని శాంతింపజేసే ప్రయత్నాలు మోడీ సాధించిన అపూర్వ విజయాలని తెలిపారు. నరేంద్ర మోడీ 74వ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశ భవిష్యత్‌కు చేపట్టిన కార్యక్రమాలు, ప్రజాభివృద్ధికి చేపట్టిన పథకాలు ఈ సందర్భంగా తెలియజేశారు. దేశ ప్రజల జీవితాలలో పలు మార్పులు తీసుకొచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. పేదల సంక్షేమంలో సరికొత్త అద్బుతాలు సృష్టించిన ప్రధాని మోడీ అన్నారు. మన దేశాన్ని ప్రపంచ దేశాల ముందు వుంచడంలో మోడీ విజయం సాధించారన్నారు. ఆయన ఆరోగ్యంగా, దీర్ఘాయుష్యతో వుండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు అంచిపాక కమల, పరుసు వెంకటేశ్వర్లు, మందా కిరణ్‌కుమార్, కూరాకుల సవీంద్ర, కోడూరు మురళీకృష్ణ, నూకసాని శ్రీనివాసులు, బచ్చు లక్ష్మిప్రసన్న, బెల్లంకొండ మాల్యాద్రి, పల్లపు చిట్టిబాబు, తూమాటి తిరుపతిస్వామి, అనిత, ఇన్న మూరు సుబ్రమణ్యం, గుడిపల్లి ప్రసన్న, దేవాండ్ల రాకేష్, మేదరమెట్ల మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

దగదర్తిలో స్వచ్ఛతహి సేవ ర్యాలీ

దగదర్తి, సెప్టెంబరు 17 ప్రభాతవార్త : మండల కేంద్రమైన దగదర్తిలో మంగళవారం స్వచ్ఛతహి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహిం చారు. ఈ ర్యాలీలో ఎంపిడివో సి.హెచ్.శ్రీదేవి, విస్తరణా ధికారి జి.గోపి, శ్రీనివాస్, మండల స్థాయి అధికారులు, దగదర్తి గ్రామ సర్పంచ్, ప్రజా ప్రతినిధులు,సచివాలయ సిబ్బంది, జెడ్పీహెచ్ స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. ఈ నెల 17వ తేది నుండి అక్టోబరు 2వ తేది వరకు జరుగు స్వచ్ఛతహి సేవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులు పిలుపునిచ్చారు.

బాధ్యతలు స్వీకరించిన కావలి డిఎస్పీ శ్రీధర్

కావలి, సెప్టెంబరు 17 ప్రభాతవార్త : కావలి డిఎస్పీగా పి.శ్రీధర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. కావలి కలుగోళ శాంభవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కావలిలో ఏర్పాటు చేసిన ఐ లవ్ కావలి ఐకాన్‌ను సందర్శించారు. కావలిని ప్రేమిస్తున్నాను అన్న సంకేతాన్ని చాటిచెప్పారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి సూచనలను నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డిఎస్పీ పి.శ్రీధర్ పాటిస్తూ ప్రత్యేకతను చాటిచెప్పారు. 1991 బ్యాచ్‌కు చెందిన పి.శ్రీధర్ గతంలో నెల్లూరు మహిళా పోలీస్ స్టేషన్ సిసిఎస్‌లో డిఎస్పీగా పనిచేశారు. ప్రస్తుతం రాయచోటి డివిజన్ పోలీస్ అధికారిగా పనిచేస్తూ కావలి డిఎస్పీగా బాధ్యతలు చేపట్టారు.

న్యాయవాదులకు ఆదర్శప్రాయుడు పి.పి.రావు

కావలి రూరల్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త : సుప్రీంకోర్టు సీనియర్ న్యాయ వాది, న్యాయశాస్త్ర కోవిదులు పద్మభూ షణ్ పావని పరమేశ్వరరావు న్యాయ వ్యవస్థకు వన్నెతెచ్చిన వ్యక్తి అని ఆయన న్యాయవాదులకు ఆదర్శప్రాయుడని లోక్ సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యులు యం.మాలకొండారెడ్డి తెలిపారు. కావలి పట్టణం వెంగళరావునగర్‌లోని ప్రభుత్వ శాఖ గ్రంధాలయ ఆవరణలో స్వర్గీయ పావని పరమేశ్వరరావు 7వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాలకొండారెడ్డి మాట్లాడుతూ పావని పరమేశ్వరరావు సుప్రీంకోర్టులో చారిత్రాత్మకమైన కేసులలో విజయం సాధించి న్యాయవ్యవస్థకు, న్యాయవాదులకు ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. న్యాయశాస్త్ర కోవిదులుగా, రాజ్యాంగ నిపుణులుగా ఆయన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కందుకూరు తాలూకా మొగిలిచర్ల గ్రామంలో జన్మించారన్నారు. నెల్లూరు విఆర్ కళాశాలలో ఉన్నత విద్యను అభ్యసించి న్యాయవాదిగా భారత సుప్రీంకోర్టులో అపారమైన అనుభవంతో చారిత్రాత్మకమైన కేసులు గెలిచారన్నారు. యువ న్యాయవాదులు పిపిరావును స్ఫూర్తిగా తీసుకుని న్యాయ వ్యవస్థకు వన్నె తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అధికారిణి సునీత, విద్యావేత్త దివ్య నాగేశ్వరరావు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

సీతారామపురంలో స్వచ్ఛతాహి సేవ

సీతారామపురం సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : మండలకేంద్రమైన సీతారా మపురంలో స్వచ్ఛతహి సే వా కార్యక్ర మంలో భాగంగా జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాల విద్యార్థులతో కలిసి ఎంఇఒ మస్తా న్‌వలి హైస్కూల్ నుండి బస్టాండ్ కూడలి వరకు అవగాహన ర్యాలీ నిర్వహించిమాన వహారం చేశారు. ఎంఇఒ మాట్లాడుతు ఈనెల 17 నుండి అక్టోబర్ 1 వ తేది వరకు మండలంలో స్వచ్ఛతహి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.మొక్కల తోనే మానవ మనుగుడ సాధ్యమౌతుందని ఆరోగ్య వంతమైన సమాజం కోసం పరిశుభ్రతను పాటించాలని ప్రతి ఒక్కరు తమ వంతు కృషిగా మొక్కలు నాటి సురక్షిత భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణాన్ని అందించాలని కోరారు. ఉపాధ్యాయులు శ్రీనివాసులు బిట్,2 సచివాలయం కార్యదర్శి జీవన్‌కుమార్, సచివాలయం సిబ్బంది పాల్గోన్నారు.

నులిపురుగుల నివారణా మందులు పంపిణీ

గోనుపల్లి(రాపూరు),సెప్టెంబరు17ప్రభాతవార్త మండలంలోని గోనుపల్లి గ్రామంలో వున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతియ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకోని విద్యా ర్థిని,విద్యార్థులకు నులిపురుగుల నివారణా మందులు పంపిణీచేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఆరోగ్య కార్యకర్త క్రిష్ణవేణి ఈ మందులుపంపిణీ చేశారు. ఆల్‌బెండోజల్ మందులు వాడటం ద్వారా ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం కావడానికిఅవకాశం వుండదని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయలక్ష్మి, పరంధామయ్య,వెంకటేశ్వర్లు, సుధాకర్,తదితరులున్నారు.

గ్రామ సభల నిర్వహణలో ప్రపంచరికార్డును సాధించిన డిప్యూటీ సిఎం

నెల్లూరు,సెప్టెంబరు17 ప్రభాతవార్త-విద్య : ఒక్క రోజులోనే 13326 గ్రామ సభలను నిర్వహించిన తమ పార్టీ అధినేత,డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ ప్రపంచ రికార్డును సొం తం చేసుకోవటం సంతోషంగా ఉందని జన సేన పార్టీ జిల్లా కోర్ కమిటి సభ్యులు నూనె మల్లికార్జున యాదవ్ పేర్కొన్నారు. మంగళ వారం నగరంలోని స్థానిక గోమతి నగర్‌లోని జనసేన పార్టీ జిల్లా ప్రదాన కార్యాలయంలో ప్రపంచ రికార్డు సాదించిన సందర్భంగా సంబరాలను జరపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తమ పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్ సూచలన మేరకుఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. తమ అధినేత ప్రపంచ రికార్డును సాధించటం పట్ల రాష్ట్ర ప్రజలు గర్వించాలని, పని పట్ల, ప్రజా సమస్య ల పరిష్కారాకి తమకు ఉన్న నిబద్ధతను ఈ అవార్డు బహిర్గతం చేస్తుందన్నారు. తమ పార్టీ చేస్తున్న సేవలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెల్లాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం కేక్‌ను కటచేసి వారి ఆనందాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి గునుకుల కిషోర్, నాయకులు పావుజెన్ని చంద్రశేకర్‌రెడ్డి, గుర్రం కిషోర్‌బాబు, సుబాషిణి,రాము, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు నైటీలు పంపిణీ

నెల్లూరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త- వైద్యం : కీ.శే తన్నీరు శారద సంవత్సరికం సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం ఆమె అల్లుడు మంచికంటి వెంకట నారాయ ణ, కూతురు హేమమాలిని, మనువళ్లు పవన్ కుమార్, కళ్యాణ్ కుమార్, సుబ్బారావు, ప్రసూన, చేతన కృష్ణ తదితరులు మంగళవారం బుజబుజ నెల్లూరు శివారు ప్రాంతంలోని ఆస్తాన హెచ్‌టీయ మహిళా మండలి వృద్దుల ఆశ్రమంలో మహిళలకు నైటీలు మగవారికి టెంకాయ నీళ్లు బ్రెడ్ ప్యాకెట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పీహెచ్‌పీ జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ మాట్లాడుతూ ఈ లోకంలో లేని వారిని వెంటనే మర్చిపోవడం మానవ సహజ లక్షణమని, అటువంటి పరిస్తితుల్లో కూడా ఆమె ఈ లోకంలో లేకపోయినప్పటికి ఆమెనుగుర్తు గా పెట్టుకుని ప్రతి సంవత్సరం ఆమె జ్ఞాపకార్థం నిరుపేదలకు, అనాధలకు, అభాగ్యులకు ఇటువంటి కార్యక్రమాలు చేయడం ఎంతో ఉదాహరమని అన్నారు. ఈ కార్యక్రమంలో రూట్స్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ షేక్ రసూల్, ఆశ్రమ నిర్వాహకులు సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల క్రీడలు

నెల్లూరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త – వైద్యం : నేటి నుండి మూడు రోజుల పాటు 19,20,21వ తేదీల్లో విద్యుత్ శాఖ ఉద్యోగులకు డిస్కామ్స్, ట్రాన్స్ కో , జెన్‌కో) ఇంటర్ సర్కిల్ బ్యాడ్మింటన్ టెన్నీస్ క్రీడలు నగరంలోని నెల్లూరు క్లబ్‌లో నిర్వహిస్తున్నామని విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.విజయన్ తెలిపారు. మంగళవారం నగరంలోని విద్యుత్ భవన్‌లో ఎస్ఈ ఛాంబర్‌లో విజయన్ మాట్లాడుతూ ఈ క్రీడలను ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ మేనేజింగ్ డైరక్టర్ కే.సంతోష్‌రావు 19వ తేదీ ఉదయం 11గంటలకు ప్రారంభిస్తారని, ప్రారంభోత్సవ కార్యక్రమం విద్యుత్ భవన్‌లో జరుగుతుందని తెలిపారు. వివిద జిల్లాల నుండి దాదాపు 170 మంది ఉద్యోగస్తులు ఈ క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్ర మానికి డైరక్టర్ ఫైనాన్స్(ఎఫ్ఏసీ) వై.లక్ష్మీ నరసయ్య, డైరక్టర్ ప్రాజెక్ట్స్ (ఎఫ్ఏసీ) పి.ఆయూబ్ ఖాన్,జెన్ కో కృష్ణపట్నం చీఫ్ ఇంజనీర్ కే.సుదీర్‌బాబు, బీవీ శేషారెడ్డి, ఎస్ఈ ట్రాన్స్ కో పాల్గొంటారని ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, జిల్లాలోని ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్స్ అందరిని ఏర్పాట్లు కొరకు టీమ్స్‌గా ఏర్పాటు చేసిఉన్నామని తెలిపారు.చక్కటి వాతావరణంలో ఈక్రీడలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

అబాగ్యుని కుటుంబానికి అబయ హస్తం అందించిన దాతలు

కలిగిరి, శప్టెంబర్17, ప్రభాతవార్త:ఇటీవల గుర్తు తెలియని వాహనం డీకొన్న ప్రమాదంలో కలిగిరికి చెందిన షేక్ ఆషిక్(20)అనే యువకు డుప్రమాదానికి గురైవైద్యశాలలో ఉంటూ చనిపోవడం జరిగిందని మృతుని బందువులు తెలిపారు.అయితే మృతుని కుటుంభం కడు పేదకుటుంభం కవడం ఉన్నరూపాయిమృతుని వైద్యకర్చులకు పెట్టడంతో చేతిలో డబ్బులు లేకుండా పోయాయి. ఇదిపోన్ వాట్‌సా ప్‌ల ద్వారా తెలియడంతో పలువురు దాతలు ముందుకు వచ్చి ఆక టుంబానికి ఎవరికి తోచిన సాయం వారు అందజేస్తున్నారు.ఈక్రమంలో కలిగిరికి చెందిన కొందరు ముం దుకు వచిచ తమకు తోచిన విదంగా సహాయ పడుతుండగా తెలుగుదేశంపార్టీ కలిగిరి మండల ప్రసిడెంట్ బిజ్జం క్రిష్ణారెడ్డి కుటుంబసమేతంగా మృతుని కుటుబాన్ని పరామర్శించారు. అదేవిదంగా ఈ విషయం ప్రభుత్వం దీష్టికి తీసుకెళ్లి సాయ పడతామన్నారు. అంతేగాక రు. 10వేలరూపాయలు ఆకుటుంబానికి తమవంతు సాయంగా అందజేశారు.వారితోపాటు మరికొందరుకూడా సహాయ పడివారిలో ఉన్నారు. ఇలాంటి వారికుటుంబానికి ఆపదలో సాయమందిస్తున్న దాతలు పుణ్యజీవులు.

యంపిడిఓ ఆధ్వర్యంలో కలిగిరిలో ర్యాలీ

కలిగిరి, శప్టెంబర్17, ప్రభాతవార్త:స్వచ్ఛతాహి సేవా పోగ్రాం కార్యక్రమంలో బాగంగా మండల కేంమైన కలిగిరిలో మంగళ వారం విధ్యార్థులతో ర్యాలీ కార్యక్రమంజరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిదిగా యంపిడిఓ హాజరై ర్యాలీకార్యక్రమంలో పా ల్గొన్నారు. అదేవిదంగా కలిగిరి జడ్పీహైస్కూల్లో జరిగిన జాతీయ దినత్సవంలో యంపిడిఓ పాల్గొన్నారు. విధ్యార్థులకు ఫీవార్మింగ్ మాత్రలువేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు.మండల స్తాయి,నాయకుల,అధికారులు,విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోండి

కొడవలూరు సెప్టంబరు 17 ప్రభాతవార్త: ప్రాధమిక దశలో గుర్తిస్తే క్యాన్సర్‌ను నివారించవచ్చు... క్యాన్స ర్ రహిత కోవూరు సాధనలో భాగస్వాములు కండి... మనిషిని జీవచ్ఛవంలా క్యాన్సర్ వ్యాధిని ప్రాదిమిక దశలోనే గుర్తిస్తే పూర్తిగా నివారించవచ్చనని కోవూరు ఎమ్మెల్యే వేమిరరెడ్డి ప్రశాంతి రెడ్డి వెల్లడించారు. కొడవలూరులో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్స్ విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిరుపతి స్విమ్స్ హాస్పెట ల్‌కు చెందిన క్యాన్సర్ కస్పెషలిస్ట్లులతో నిర్వహించే ఫ్రీ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపుకు 35ఏళ్ళు పై బడ్డ ప్రతి మహిళ క్యాన్సర్ పరిక్షలు చేయించుకోవాలి అని ఒక ప్రకటనలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నరు. ఈ క్యాన్సర్ స్క్రీనింగ్ బస్ ఈ నెల 19 తేది నుండి 25వ తేది వరకు మండలంలోని ప్రకటించి తేదీలు వారిగా అయా గ్రామాలకు విచ్చేస్తుందిని తెలిపారు. కావున కార్యక్రమంలో మండలానికి చెందిన మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లుద మరియు స్థానిక టీడీపీ నాయకులు, బిజేపి, జనసేన నాయకులు క్యాన్సర్ వ్యాధిపై ప్రజలకు అవగాహన కలిపించడంలో భాగస్వాములు కావాలని పిల్పునిచ్చారు. ప్రాణాంతక క్యాన్సర్ భూతాన్ని కూకటి వేళ్ళతో పెకలించాలాంటే క్యాన్సర్ స్క్రీనింగ్ ఒక్కటే మార్గంమని అన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థలు సాధనకు కృషి చేయాలని కొరారు. మండల ప్రజలు సద్వినియోగం చేసుకోని, విజయవంతం చేయాలని కోరారు.

అన్నపై తమ్ముడి దాడి - అన్న మృతి

వింజమూరు, సెప్టెంబర్17ప్రభాతవార్త: వింజమూరు మండలం చాకలికొండ పంచాయతీ పరిధిలోని బత్తినవారిపల్లిలో సోమవారం రాత్రి అన్నదమ్ముల మధ్య జరిగిన ఘర్షణలో అన్న ఓరుగంటి శ్రీనివాసులు గాయాలు కావడంతో మంగళవారం వింజమూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన చోటు చేసుకుంది. శ్రీనివాసులు భార్య రమణమ్మ తెలిపిన వివరాల మేరకు ఓరుగంటి శ్రీనివాసులు , ఓరుగంటి బాబురావులు అన్నదమ్ములు . 7నెలల క్రితం శ్రీనివాసులు తండ్రి కొండయ్య చనిపోగా ఖర్మక్రతువులకు 64వేల రూపాయలు ఖర్చు కాగా ఇద్దరు అన్నదమ్ములిద్దరు ఖర్చుచేసేలా నిర్ణయించారని , అనుకున్న విధంగానే తన భర్త శ్రీనివాసులు, తమ్ముడు బాబురావుకు 16వేల రూపాయల నగదును ఇచ్చాడని, ఖర్చు అయిన మరో 16వేల రూపాయలను ఇవ్వలేదనే ఉద్దేశంతో బాబురావ్ తరచూ గొడవలు పడుతుండేవాడని, అనేక మార్లు ఇద్దరు మద్యం తాగి తిట్టుకునేవారని కాగా సోమవారం రాత్రి డబ్బులు అడిగే నేపథ్యంలో మరోదపా గొడవపడి బాబురావ్ ఇంట్లోకి తన భర్త వెళ్ళి గ్యాస్ లీక్ చేశాడనే ఉద్దేశంతో తన భర్త ముఖంపై కొట్టడంతో తన భర్త కిందపడిపోయాడు. తాగిన మత్తులో ఉన్నాడని శ్రీనివాసులు అక్క వెంకటరమణమ్మ తెల్లవారి లేపగా ఆయాసపడుతుండడం గమనించి స్థానిక సిహెచ్‌సికి తరలించారని, అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడని తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ వెంకటనారాయణ, ఎస్ఐ వీరప్రతాప్ లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో పోలీస్ శాఖ ఉద్యోగిని మృతి

నెల్లూరు క్రైం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నవబాల దుర్గాదేవి గుడి సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పోలీస్ శాఖ ఉద్యోగిని మృతి చెందారు. ప్రకాశం జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో ఏపోగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మీ గీత '47) ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై మృతి చెందారు. నెల్లూరు రూరల్ ఎస్ఐ వెంకటేశ్వర్లు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి దర్యాప్తు చేపట్టారు. మృతురాలు గతంలో నెల్లూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో సెక్షన్ సూపరింటెండెంట్‌గా పనిచేసి ఉన్నారు. దీంతో మృతి పట్ల జిల్లా పోలీస్ అధికార సంఘం ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసింది.

నెల్లూరు జిల్లాను స్వచ్ఛత వైపు నడిపిద్దాం

స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి
జిల్లాలో అక్టోబరు 2వ తేది వరకు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలు
జాయింట్ కలెక్టర్ కార్తీక్ పిలుపు నగరంలో
ప్రజలను చైతన్యపరిచేలా స్వచ్ఛత హి సేవ ర్యాలీ
ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు,
ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు

నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త నెల్లూరు జిల్లాను స్వచ్ఛత వైపు నడిపిం చేం దుకు ప్రజలందరూ స్వచ్ఛత హి సేవ కా ర్యక్రమంలో భాగస్వామ్యులు కావాలని జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ వి లు ప్ప ని చ్చా రు. మంగళవారం ఉదయం నగరంలోని పిఆర్సి వైదానంలో స్వచ్ఛత హి సేవ ర్యాలీని జాయిం ట్ కలెక్టర్ కార్తీక్, మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి జేసి మాట్లాడుతూ జిల్లాలో నేటి నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రజలను చైతన్యపరిచేలా నగరంలో సాగిన ర్యాలీ విఆర్‌సి నుంచి గాంధీ బొమ్మ కూడలి వరకు కొనసాగి తిరిగి విఆర్‌సి మైదానం వరకు కొనసాగింది. గాంధీ బొమ్మ సెంటర్‌లో మహాత్మా గాంధీ విగ్రహానికి జాయింట్ కలెక్టర్, కమిషనర్, జడ్పి చైర్ పర్సన్, అధికారులు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ ర్యాలీలో ప్లకార్డులు చేతబట్టిన విద్యార్థులు వాతావరణ కాలుష్యాన్ని అరికట్టండి.. ప్రకృతిని పరిరక్షించండి.. ప్లాస్టిక్ వద్దు.. పర్యావరణ ముద్దు.. ఎలక్ట్రిక్ వాహనాలను వాడండి.. కాలుష్యాన్ని అరికట్టండి.. చెత్తను తొలగిదాం.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం అంటూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ దేశంలో స్వచ్ఛ భారత్ మిషన్ ప్రారంభించి పదేళ్ల పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా స్వచ్ఛత హి సేవ పేరుతో స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అర్బన్, రూరల్ ప్రాంతాల్లో వివిధ రకాలుగా పరిశుభ్రతా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. నేటి నుంచి 15 రోజుల పాటు ఈ స్వచ్ఛతహి సేవ కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల్లో పరిశుభ్రత పై అవగాహన పెంపొం దించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల విజయవంతంలో జన్‌భాగీదారీ భూమిక చాలా ముఖ్యమన్న జేసి, ప్రజలందరూ కూడా స్వచ్ఛందంగా ఈ స్వచ్ఛ భారత్ కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున విద్యార్థులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, అధికారులు పాల్గొని విజయవంతం చేశారని, ఇదే స్ఫూర్తితో అక్టోబరు 2వ తేది వరకు జరిగే అన్ని కార్యక్రమాల్లో ప్రజలందరూ పాల్గొనాలని జేసి పిలుపునిచ్చారు.

ఎక్కడపడితే అక్కడ చెత్త వేస్తే జరిమానా విధిస్తాం.. కమిషనర్ నెల్లూరు నగర కార్పొరేషన్ పరిధిలో చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేస్తే ఇక నుంచి జరిమానాలు విధిస్తామని కమిషనర్ సూర్యతేజ పేర్కొన్నారు. నెల్లూరు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రలజందరూ తమ వంతు కృషి చేయాలన్నారు. ప్రజలందరికీ కూడా స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల పట్ల పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి నెల్లూరును స్వచ్ఛ నెల్లూరుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమోఘమని, వారందరికీ చెత్త సేకరణకు పరికరాలను అందజేస్తున్నట్లు చెప్పారు. విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో కూడా మన జిల్లా నుంచి 60 శానిటేషన్ బృందాలు వెళ్లి అక్కడ పారిశుద్ధ్య సేవల్లో పాల్గొనాయని కమిషనర్ గుర్తు చేశారు. వీరందరిని కూడా అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా సత్కరించి వీరిని గౌరవించుకోనున్నట్లు ఆయన చెప్పారు.

మన గ్రామాలను స్వచ్ఛత వైపు నడిపిద్దాం జడ్పి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ

మహాత్మా గాంధీ ఆశయ సాధనలో భాగంగా మన గ్రామాలు, పట్టణాలను స్వచ్ఛ గ్రామాలు,

మునులపూడి అంగన్‌వాడీ సెంటర్‌లలో స్వచ్ఛతపైన అవగాహన

బుచ్చి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని మునులపూడి మెయిన్,మునులపూడి అంగన్‌వాడీ సెంటర్ లోపౌష్టికాహార మాసోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమం సూపర్‌వైజర్ శకుంతల నేతృత్వంలో నిర్వహించారు ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు తల్లులకు, గర్భవతులకు పౌష్టికాహార విశిష్టత గురించి వివరించారు. రక్తహీనతను అధిగమించలాంటే పౌష్టికాహారం తప్పని సరిగా తీసుకోవాలని సూచించారు.అనంతరం చేతులు శుభ్రం చేసుకునే విషయం గురించి (హ్యాండ్ వాష్) ప్రోగ్రాం నిర్వహించారు.అలాగు స్వచ్ఛత ప్రోగ్రాం విశిష్టత గురించి వివరించారు.ఈకార్యక్రమంలో ఎఎన్ఎం రమ్య, సోషల్ వెల్ఫేర్ మహిత,ఆశావర్కర్ శ్రీలక్ష్మీ, అరుణ, అంగన్‌వాడీ కార్యకర్తలు డి.శివపార్వతీ, సిహెచ్ విజయలక్ష్మీ, సిహెచ్.సునీత,ఎవి రమణమ్మ, పి నారాయణమ్మ, తల్లులు గర్భవతులు పాల్గోన్నారు.

పిల్లలకు డీవార్మింగ్‌డే చాలా కీలకమైనది

బుచ్చి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : పిల్లలకు డీవార్మింగ్ డే చాలా కీలకమైనదని డాక్టర్ చీదరాల చెన్నయ్య పేర్కున్నారు.నారాయణపురంలోని పాఠశాలలో చిన్నారులకు నులుపురుగులు మాత్రలు ఆల్బండజోల్ ట్యాబెలేట్లు వేశారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థులుప రిపూర ్ణమైన ఆరోగ్యంగా ఉండాలంటే అప్పుడప్పుడు నులు పురుగులు మాత్రలు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ కల్పన, ఆషా వర్కర్ శారద,స్వీపర్ నాగమణి, తదితరులు పాల్గోన్నారు.

లారీ ఢీకొని ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

కావలి రూరల్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త : లారీని డ్రైవర్ అతి వేగంగా నిర్లక్ష్యంగా నడిపి మోటార్‌సైకిల్‌ను ఢీకొట్టడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు తీవ్ర గాయాలైన సంఘటన కావలి రూరల్ మండలం తాళ్ళపాళెం గ్రామం దాటిన తర్వాత జరిగింది. కావలి రూరల్ పోలీసుల సమాచారం మేరకు కావలి మండలం జువ్విగుంటపాళెం గ్రామానికి చెందిన నెల్లూరు సుబ్బారావు(45), వారి ఇంటి పక్కన వుంటున్న మంచాల శ్రీకాంత్‌లు మోటార్‌సైకిల్‌పై కావలికి బయలుదేరారు. మార్గమధ్యలో తాళ్ళపాళెం గ్రామం దాటిన తర్వాత పాలామల్లి మల్లికార్జున పొలం వద్ద వున్న మలుపు వద్ద కావలి వైపు నుండి వస్తున్న లారీని డ్రైవర్ అతివేగంగా నిర్లక్ష్యంగా వచ్చి మోటార్‌సైకిల్‌ను ఢీకొట్టాడు. మోటార్‌సైకిల్‌పై వున్న ఇద్దరు క్రిందపడగా నెల్లూరు సుబ్బారావుపై లారీ టైరు నడుముపై ఎక్కడంతో బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మంచాల శ్రీకాంత్‌కు బలమైన గాయాలై చికిత్స నిమిత్తం నెల్లూరు అపోలో వైద్యశాలకు తరలించారు. మృతి చెందిన సుబ్బారావుకు భార్య, కుమార్తె, కుమారుడు వున్నారు. భార్య వెంకట స్రవంతి ఫిర్యాదు మేరకు కావలి రూరల్ సిఐ జి.రాజేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రతి ఒక్కరు దేశ పరిశుభ్రతకు, స్వచ్ఛతకు తోడ్పడాలి

కావలి రూరల్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త : ప్రతి ఒక్కరు దేశ పరిశుభ్రతకు, స్వచ్ఛతకు, అభివృద్ధికి తోడ్పడాలని కావలి ఎంపిడిఓ ఎస్.శ్రీధర్‌బాబు తెలిపారు. స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ర్యాలీ జరిగింది.ఈ ర్యాలీలో కావలి ఎంపిడిఓ ఎస్. శ్రీధర్‌బాబు, మం డల స్థాయి అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగస్తులు, వివిధ స్వచ్ఛంద సంస్థ బాధ్యులు పాల్గొన్నారు. స్వచ్ఛత శుభ్రతపై కావలి ఎంపిడిఓ కార్యాలయం నుండి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ వరకు మానవహారం ఏర్పాటు చేశారు. స్వచ్ఛత పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించి ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ శ్రీధర్‌బాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు పరిశుభ్రతపై ఆలోచించి అందరినీ పరిశుభ్రంగా వుండే విధంగా ప్రోత్సహించి అవగా హనపరచాలని తెలిపారు. మన ఊరు, మన ప్రాంతం, మన వీధి, మన ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్ర ంగా వుండే విధంగా అవగాహన కలిగించాలన్నారు. స్వచ్ఛమైన దేశం వున్నప్పుడే ఆరోగ్యమైన దేశం వుంటుం దన్నారు. ప్రతి పౌరుడు ఈ కార్యక్రమంలో భాగంగా నేటి నుంచి అక్టోబరు 2వ తేది వరకు రోజు వారి జరుగు పలు స్వచ్ఛత, పరిశుభ్రతపై భాగస్వామ్యులై ఈ దేశ పరిశుభ్రతకు, స్వచ్ఛతకు, అభివృద్ధికి తోడ్పడా లన్నారు. ఈ కార్యక్రమంలో కావలి మండల ఎంఇవోలు బి.గోవిందయ్య, సి.హెచ్.వెంకట సుబ్బయ్య, ఎపియం కాంతారావు, ఎంపిడిఓ కార్యాలయ అధికారి దీక్షితులు,వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు షేక్ ఖాదర్‌బి, అబ్దుల్ అలీం, సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణకు టాబ్లెట్లు అందజేసిన మున్సిపల్ కమిషనర్

కావలి, సెప్టెంబరు 17 ప్రభాతవార్త : నేషనల్ డీవార్మింగ్ డే సందర్భాన్ని పురస ్కరించుకుని కావలి పురపాలక సంఘ పరి ధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశా లల విద్యార్థులకు మంగళవారం కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ నులి పురుగుల నివారణకు టాబ్లె ట్లను అందజేశారు. మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ పాఠశాలలకు స్వయంగా వెళ్లి విద్యార్థులకు ఈ టాబ్లెట్స్ వేశారు. పాఠశాలలను పరిశీలించారు. నులి పురుగులపై అవగాహన కల్పించారు. ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రైలు కింద పడి వ్యక్తి మృతి

నెల్లూరు క్రైం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : ప్రమాదవశాత్తు రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన నెల్లూరు సౌత్ రైల్వే స్టేషన్ సమీపంలో మంగళవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. మృతునికి సుమారు 55 ఏళ్ల వయసు ఉంటుందని, నలుపు రంగు చొక్కా, గ్రే కలర్ ప్యాంటు ధరించి ఉన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. ప్రమాదం విషయం తెలుసుకున్న నెల్లూరు రైల్వే ఎస్ఐ జి. మాలకొండయ్య సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు.

19 ఏళ్ల లోపు పిల్లలందరికీ నులిపురుగుల మాత్రలు పంపిణీ

పొదలకూరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త : మండలంలోని అన్ని పాఠశాలల్లో 19 ఏళ్ల లోపు పిల్లలందరికీ మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసినట్లు ఆరోగ్య శాఖ వారు తెలిపారు. అంగన్‌వాడి కేంద్రాలు, ప్రాథమిక పాఠశా లలు, హైస్కూల్స్, జూనియర్ కాలేజీలతో పాటు ప్రైవేట్ స్కూల్స్‌లో కూడా మాత్రలు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు నులిపురుగుల వలన కలిగే ఆరోగ్య సమస్యలు, నివారణ చర్యలు గురించి వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు ఏ మస్తాన్ బీ, ఆరోగ్య సహాయకులు ఎం. రాధా కుమారీ, సాని శివప్రసాద్, మాధ్యమిక ఆరోగ్య సంరక్షకులు సుమాంజలి, ఆశా కార్యకర్తలు సీత, లక్ష్మి, ఉష తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు ఆల్‌బెండజోల్ పంపిణీ

పాటూరు(కోవూరు,) సెప్టెంబరు 17 ప్రభాతవార్త : కోవూరు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం నులిపురుగుల నివారణకు గానూ ఆల్‌బెండజోల్ మాత్రలు వేసే కార్యక్రమాన్ని కోవూరు మండలం పాటూరు పంచాయతీ పరిధిలోని చక్కిరాల దిబ్బ, చెంచమ్మతోపు ప్రభుత్వ పాఠశాలల్లో మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకోవడం వలన విద్యార్థులకు ఆరోగ్యపరంగా ఎంతో ఉపయోగకరమన్నారు. అనంతరం ఈ పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న పలు పనులను జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీడీవో శ్రీహరితో కలిసి పరిశీలించారు. మండల పరిషత్ నిధుల ద్వారా ఈ పాఠశాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

స్వచ్ఛతాహిసేవపై అవగాహన ర్యాలీ

సైదాపురం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త : మండల కేంద్రమైన సైదాపురంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంపై ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పురుషోత్తం శివకుమార్ మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ 3వరకు స్వచ్ఛతాహి సేవపై ప్రతి గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కొన్ని రోజులు నుండి పేరుకుపోయిన చెత్తప్రదేశాలను గుర్తించి శుభ్రం చేయడం, ప్రజలకు, పిల్లలకు శుభ్రత స్వచ్ఛతపై అవగాహన కల్పించడం, అలాగే ఈ స్వచ్ఛత కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములను చేయాలని తెలిపారు. ముఖ్యంగా చెత్తనుండి సంపద సృష్టించడంలో బాగంగా ఎస్‌డబ్ల్యూయుపీసీ షెడ్డులను వినియోగంలోకి తేవడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో తిరువతి పార్లమెంటు రైతు ఉపాధ్యక్షులు కొండురు సుబ్రహ్మణ్యం రాజు, టీడీపీ సీనియర్ నాయకులు పెమ్మసాని దిలీప్ కుమార్ చౌదరి, మండల టీడీపీ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు రెడ్డి, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రాజు, మండల రైతు అధ్యక్షుడు కేపీ రాజు, జడ్పీటీసీ సభ్యులు పోలయ్య, టీడీపీ నాయకులు అమ్మినేని సుబ్రహ్మణ్యం నాయుడు, కందాటి దయాకర్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, బీజేపీ నాయకులు చాంద్ భాషా, వెంకటగిరి ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన రమేష్‌బాబు, లింగన్నపాలెం సర్పంచ్ నర్సరాజు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత స్వచ్ఛతపై ప్రతిజ్ఞ

సైదాపురం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త : మండల కేంద్రమైన సైదాపురంలోని వెలుగు కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛభారత్ కార్యాక్రమంలో భాగంగా ఏపీఎం రాధమ్మ ఆధ్వర్యంలో పరిశుభ్రత స్వచ్ఛతపై మంగళవారం ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వీధివీధికి గ్రామగ్రామానికి అలాగే ప్రతి పట్టణానికి పరిశుభ్రతపై ప్రచారం చేయడం జరుగుతుందని ఏపీఎం రాధమ్మ తెలిపారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత వైపు అడుగులు వేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీ మెంబర్లు, వీఓఏలు, సీసీలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నులిపురుగుల మందులు పంపిణీ

సైదాపురం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త : జాతీయ నులిపురుగుల నివారణ దినోత్స వం సందర్భంగా సైదాపురంలో ఉన్న ప్రాథమిక పాఠశాల జిల్లా పరిషత్ హై స్కూల్, అదే విధంగా అనంతమడుగు గ్రా మంలోని ఉన్నత పాఠశాల నందు ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ విద్యార్థులకు నులిపురుగుల నివారణపై మంగళవారం మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భోజనం తిన్న తరువాత అర్ధగంటకు మందులు మింగిన యెడల నులిపురుగులు చనిపోయి ఆరోగ్యవంతులుగా ఉంటారని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు దయాకరరావు, సుప్రియ, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, పంశీకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'పేట'లో నులిపురుగుల మాత్రలు పంపిణీ

అనుమనముద్రంపేట, సెప్టెంబర్17 ప్రభాతవార్త: ఏఎస్‌పేట మండలంలో మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవం సందర్భంగా అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు నులిపురుగుల నివారణా మాత్రలను మండల ఆరోగ్య శాఖ ద్వారా అందజేశారు. వాటి ఉపయోగాలను విద్యార్థులకు తెలియజేసి అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ఏఎస్‌పేట మండల విద్యాశాఖాధికారి సాయిప్రసాద్ హాజరై ప్రతి ఆరునెలలకు ఒకసారి నులిపురుగుల నివారణకు మందులు వేసుకోవాలన్నారు. ఆహారం తీసుకునే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ, ఉపాధ్యాయులు, ఆరోగ్యశాఖ ఎఎన్ఎం సర్తాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యానవన పంటలపై రైతుల్లో మరింత అవగాహన పెంచాలి

కోవూరు, సెప్టెంబరు 17 ప్రభాతవార్త : జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం విద్యావనరుల పంటల విస్తీర్ణం ఎక్కువగా ఉందని, దానిని మరింత పెంచేలా వ్యవసాయ సహాయకులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఏపీఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టర్ బి. శ్రీనివాసులు అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం కోవూరు వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన వీఏఏలు, వీహెచ్ఏలు, వీఏఎస్‌లకు ఉద్యానవన పంటలు మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా అందజేసే సబ్సిడీ పరికరాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఏఏలు, వీహెచ్ఏ పనితీరు మరింత మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎపీఎంఐడీఐసీ ద్వారా సబ్సిడీపై అందిస్తున్న వివిధ పథకాలపై ఉద్యానవన పంట రైతుల్లో అవగాహన కల్పించేలా చొరవ తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రతి రైతు తమ పొలంలో సాగు చేసే పంటల వివరాలను తప్పనిసరిగా ఈ క్రాప్, ఈకేవైసీలో నమోదు చేయాల్సిన అవసరం ఉందన్నారు. తూతూ మంత్రంగా కాకి లెక్కలుగా చేయడం వలన రైతులకు ఆశించిన మేర లాభం ఉండదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఇప్పటికైనా వీఏఏలు, వీహెచ్ఏలు తమ పనితీరును మార్చుకోవాలని లేనిపక్షంలో నిర్లక్ష్యం వహించే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. జిల్లాలో 1.40 లక్షల ఎకరాల్లో డ్రిప్ చేపడితే అందులో 10 శాతం కూడా ఈ క్రాప్ నమోదు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎంవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఉద్యానవన శాఖ పంటల క్రాప్ ఏరియాను మరింత పెంచేలా వీఏఏలు, వీహెచ్ఏలు తగు చొరవ తీసుకోవాలన్నారు. వీటి ద్వారా ఉద్యోగ అవకాశాలు పెరగడమే కాకుండా విస్తీర్ణం పెరిగి జీడీపీ రేట్లు వృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. కౌలు రైతులు కూడా వీఏఏలకు, వీహెచ్ఏలకు సహకరించి ఈ క్రాప్, ఈకేవైసీ నమోదుకు పూర్తిస్థాయిలో చొరవచూపాలన్నారు. ఉద్యానవన శాఖద్వారా రాతితో సాగు చేసే పంటలకు ఎకరాకు ఒక లక్ష వరకు సబ్సిడీ ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. హైబ్రిడ్ కూరగాయలకు హెక్టార్‌కు 20 వేలు సబ్సిడీ, పందిరి సాగుకు ఎకరాకు 15 వేలు సబ్సిడీ, వీటితో పాటు తైవన్ స్ప్రేయర్లకు 10 వేల వరకు సబ్సిడీ అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రైతులు తమ పొలాలకు సంబంధించి గట్టుల మీద కూడా కొబ్బరి చెట్లు సాగు చేస్తే అటువంటి వాటికి కూడా కోకోనట్ డెవలప్‌మెంట్ బోర్డు ద్వారా సబ్సిడీ వస్తుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో డీఆర్‌సీ వ్యవసాయ సంచాలకులు సి. మారుతీ దేవి , డీఆర్‌సీ వ్యవసాయాధికారి శైలజ పలు సూచనలు చేశారు.

జలదంకిలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

జలదంకి, సెప్టంబర్17, ప్రభాతవార్త: మండలకేంద్రమైన జలదంకిలో మంగళవారం విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. విశ్వబ్రాహ్మణసంఘ మండల భాధ్యుడు బోగోలు రత్నాచారి తన నివాసంలో వేడుక లకు శ్రీకారం చూట్టారు. స్వామివారి చిత్రా నికి పూలమాలలువేసి కలశాన్నినీటిలోనింపి బియ్యం, పండ్లు పూలమాలలు,గందం,తమలపాకులు,పసుపు,ఆవాలు సమర్పించి పూజలు చేశారు. ఓకుమాయైన మ:,ఓం అనంతనమ వంటి మంత్రాలను పఠించారు.పూజా సమయంలో మంత్రాలను,పనిముట్లను కూడా పూజించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈసందర్భంగరత్నాచారి మాట్లాడుతు ఇది ఎంతో సుదినమని అన్నా డు. విశ్వకర్మ భగవానుడు జయంతిని పురష్కరించుకొని మనదేశ ప్రధానమంత్రి నరేంద్రమోది ఎంతో ప్రాధా న్యత కల్పించారని కొనియాడారు.విశ్వబ్రాహ్మణుల కందరికి సంతోషదాయకమన్నారు.ఈప్రత్యేక పూజలలో రత్నాచారి సునీత దంపతులతోపాటు కె బ్రహ్మయ్య,కెవి మణికంఠ, గురుబ్రహ్మాచారి, నాగాచారి, వీరబ్ర హ్మం,టి వీరబ్రహ్మం,కె రాము,పి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నరేంద్రమోడీ జన్మదిన వేడుకలు

కలువాయి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదిన వేడుకలను కలువాయిలో బిజెపి మండల నాయకులు దండు పెం చలయ్య కార్యకర్తల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక వృద్ధుల ఆశ్రమం నందు వృద్ధులకుపండ్లు తిను బం డారులు అందజేశారు. దేశానికి నరేంద్రమోడీ అంది స్తున్న సేవలను ఈ సందర్భంగా వారు కొనియా డారు.అనంతరం బిజెపినాయకులు కలువాయి ఎస్ఐ సుమన్‌ను కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెంచల ప్రసాద్,బ్రహ్మారెడ్డి,తదితరులు పాల్గోన్నారు.

కలువాయిలో స్వచ్ఛతా హి సేవా

కలువాయి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త : మండలకేంద్రమైన కలువాయిలో మంగళవారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి ఈకార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొని కార్యక్రమ ముఖ్య ఉద్దేశాన్ని వివరిం చారు.అనంతరం బస్టాండ్ కూడలి వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షులు గోనుగుంట వెంకటేశ్వర్లునాయుడు,పార్టీ మండలనాయకులు, చల్లా రఘురామిరెడ్డి,గడ్డం కిషోర్‌రెడ్డి,జగదల్‌నాయుడు, బిజెపి నాయకులు దండు పెంచలయ్య,కూటమి నాయకులు ఎంపిడిఓ గోవర్దన్,పంచాయితీ కార్యదర్శి సుధాకర్,శ్రీనివాసులు ప్రవీణ్ తదితరులు పాల్గోన్నారు.

రైతుల్లో మరింత అవగాహన పెంచాలి

కోవూరు, సెప్టెంబరు 17 ప్రభాతవార్త : వ్యవసాయం సాగు చేసే రైతుల్లో సాగుఖర్చులు తగ్గించి ఘననీయంగా దిగుబడి పెంచేలా రైతుల్లో అవగాహన పెంచాలని ఆత్మ పీడీ జి. శివన్నారాయణ అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం ఆత్మ సహకారంతో వ్యవసాయ సహాయకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాఖ సలహాలు పాటించకుండా తమ ఇష్టానుసారంగా పురుగుమందులు వాడడం వలన సాగుఖర్చులు పెరిగి మిత్ర పురుగులు నిశించి దిగుబడి తగ్గిపోయే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతుల్లో సాగు ఖర్చులపై అవగాహన కల్పించేలా చూడాలన్నారు. అదేవిధంగా మారుతున్న కాలానికి అనుగుణంగా రైతుల్లో కూడా నూతన సాంకేతిక పద్ధతులపై అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా వ్యవసాయ శాఖ ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలపై రైతుల్లో అవగాహన కల్పించేలా దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా ఈ క్రాప్ నమోదు, ఈకేవైసీ కార్యక్రమాలను పారదర్శకంగా పూర్తిచేసేలా దృష్టి పెట్టాలన్నారు. వ్యవసాయంలో వస్తున్న నూతన మార్పులపై కూడా రైతుల్లో అవగాహన కల్పించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా భూసార పరీక్షలు నిర్వహించి దానికి అనుగుణంగా రైతులు ఎరువులు వాడుకునేలా దృష్టి పెట్టాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో డీఆర్‌సీ వ్యవసాయ సంచాలకులు సి. మారుతీ దేవి , డీఏవో సహాయ వ్యవసాయ సంచాలకులు శేషగిరి, కోవూరు సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత, ఏపీసీఎన్ఎఫ్ డీపీఎం మాలకొండయ్య, డీఆర్‌సీ ఏవో శైలజ కుమారి, ఇఫ్‌కో మేనేజర్ ఆర్‌వీ లక్ష్మీనారాయణలు పలు సూచనలు చేశారు. ఈ అవగాహన సదస్సులో కోవూరు వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన మండల వ్యవసాయాధికారులు, వ్యవసాయ సహాయకులు, వీహెచ్ఏలు, వీఎస్ఏలు ఉన్నారు.

రాపూరులో స్వచ్ఛతా హీ సేవా ర్యాలీ

రాపూరు,సెప్టంబరు17ప్రభాతవార్త : భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదినం సందర్భ ంగా మంగళవారం రాపూరులో స్వచ్ఛతా హీ సేవార్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు చిగురుపాటి ప్రసన్న మాట్లాడుతూ ప్రతిఒక్కరు వారి ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని కోరారు. ఈ స్వచ్ఛతా హీ సేవా కార్య క్రమాలు మండలంలోని అన్ని పంచాయితీలలో ఈ నెల 17వ తేది నుండి అక్టోబరు 2వ తేది వరకు నిర్వహించనున్నట్లు ఆమెతెలిపారు. మండల ప్రజా పరిషత్ ఆధ్యక్షురాలు కుమ్మరిగుంట ప్రసన్న ఆధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలోరాపూరు సర్పంచ్ భూపతి జయమ్మ,తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లవల్ల వెంకటరమణా రెడ్డి, తిరుపతి పార్లమెంట్‌మైనారిటీ ఉపాధ్యక్షుడు షేక్ ముక్తియార్,టిడిపి రాష్ట్ర ఎసీసీ సెల్ నాయకుడు పచ్చిగళ్ల రత్నం,యంపీడీఓ ఏడుకోండలు,యంఇఓ గుండవోలు శ్రీనివాసులు,ఇరిగేషన్ ఎఇ షేక్ సర్ధార్,మండల పంచాయితీ విస్తరణాధికారి శ్రీనివాసులు,యంపీడీఓ కార్యాలయం సీనియర్ సహాయకుడు పి.చంద్రశేఖర్,అకిలివలస సర్పంచ్ చెన్ను పెంచల రెడ్డి,సిడిపిఓనునంధ,వలువురు వెలుగు సిబ్బంది,మహాత్మాగాంధి జాతియ ఉపాధి హామీ వధకం సిబ్బంది తదితరులు వున్నారు.

రాపూరులో ప్రధానమంత్రి నరేంద్ర మోఢీ జన్మదిన వేడుకలు

రాపూరు,సెప్టంబరు17ప్రభాతవార్త : భారతదేశ ప్రధనమంత్రి నరేంద్రమోఢీ జన్మదిన వేడుకలను మంగళవారం రాపూరులో ఘనంగా నిర్వహించారు. ఆయన ఆయుర్ ఆరోగ్యాలతో ఉండా లని కోరుకుంటూ రాపూరులోని మద్దెల మడుగు సెంటర్‌లో వున్న శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు,శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం రాపూరుప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు,రోట్టెలు పంపిణీ చేశారు.బిజేపి మండల పార్టీ ఆధ్యక్షుడుదూడల పెంచలయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సామర్ల జయసింహా,ఏగూరుక్రుపావతి,మాదిరెడ్డి ఆదిరెడ్డి, శివ ప్రసాద్,గోపాల్,వెంకటాద్రి,శ్రీనివాసులు,జనసేన మండల పార్టీ ఆధ్యక్షుడు పోట్టేళ్ల పెంచల స్వామి తదితరులున్నారు.

ఆసుపత్రి సిబ్బంది తీరుపై ఎంపిపి ఆగ్రహం

జలదంకి, సెప్టంబర్17, ప్రభాతవార్తఃజలదంకి ప్రాదమికి ఆరోగ్యకేంద్ర సిబ్బంది తీరుపై మండలాధ్యక్షుడు గోచిపాతల వెంకటరమణయ్య తీవ్రఆగ్రహం వ్యక్తంచేశాడు.వారి భాద్యతారాహిత్యంపై అసహనం వ్యక్తంచేశారు.మంగళవారం ఎంపిపి ఆసుపత్ర

కట్టుబడిపాళెం బస్‌షెల్టర్‌కి మరమ్మత్తులు

బుచ్చి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ పరిధిలోని కట్టుబడిపాళెం బస్‌షెల్టర్ అధ్వాన్నంగా తయారుకావడం జరిగింది.ఈ విషయం దళితనాయకులుసూదల వెంకటరమణయ్య ప్రజాసమస్యల వేదికలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లారు. ఈవి షయం స్పందించిన కమిషనర్ చంద్రశేఖ ర్‌రెడ్డి బస్సుషే ల్టర్‌కి మరమ్మత్తులు చేయించి రంగులు వేసి సుందరంగా తయారు చేశా రు.ఈ సందర్భంగా సూదల రమణయ్య అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

దాడులు చేసి 15 రోజులైనా పట్టించుకోని కొండాపురం ఎస్‌ఐ

ఉన్నతాధికారులారా నాకు న్యాయం చేయండి బాధితురాలు రుక్మిణమ్మ గగ్గోలు

కావలి, సెప్టెంబరు 17 ప్రభాతవార్త ఒక పథకం ప్రకారం తన మీద దాడి చేసి 15 రోజులైనా కొండాపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఎస్‌ఐ పట్టించు కోలేదని, పోలీస్ ఉన్న తాధికారులారా తనకు న్యాయం కల్పించాలని వృద్ధురాలైన బాధితు రాలు రుక్మిణమ్మ గగ్గోలు పెట్టారు. జిల్లా ఎస్పీ, కావలి డిఎస్పీలను కలిసి గోడు వినిపించుకున్నా న్యా యం జరగలేదని వాపోయారు. కావలి పట్టణం రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమెకు జరిగిన అన్యాయంపై వాపోయింది. మీడియా ద్వారా ఉన్నతా ధికారులకు తెలియజేయాలని వచ్చానన్నారు. కొండాపురం మండలం నేకునాంపేట గ్రామానికి చెందిన నలగట్ల రుక్మిణమ్మ మాట్లాడుతూ తమ గ్రామంలోని నలగట్ల పావని, నలగట్ల కోటమ్మ, రొడ్డా శివశంకర్‌లు ఈ నెల 2వ తేది మధ్యాహ్నం తన ఇంటి మీదకు వచ్చి దాడి చేసి కొట్టారని తెలిపారు. ఈ విషయం కొండా పురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఫిర్యాదు చేసిన వారమైనా పట్టించుకోక పోవడంతో నెల్లూరు జిల్లా ఎస్పీ, కావలి డిఎస్పీలను కలిసి జరిగిన దారుణాన్ని వివరించా న న్నారు. అయినా ఇప్పటికి 15 రోజులైందన్నారు. ఇక తప్పని పరిస్థితులలో మీడియాను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిం దన్నారు. తనపై దాడి చేసిన వారు అధికార పార్టీ అండదండలతో బెదిరిస్తున్నారన్నారు. చంపేస్తామని హెచ్చరికలు చేస్తున్నారని రుక్మిణమ్మ ఆరోపించింది. వారి బారి నుండి తనకు రక్షణ కల్పిం చాలని వేడు కుంటుంది. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రక్షణ కల్పించాల్సి న పోలీసులే పట్టించుకోకపోతే ఎలా అని ఆమె ప్రశ్నించారు.

కావలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

కావలి, సెప్టెంబరు 17 ప్రభాతవార్త కావలి పుర పాలక సంఘానికి సంబంధించిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను మంగళవారం కావలి మున్సిపల్ కమి షనర్ జి.శ్రావణ్‌కుమార్ పరిశీలించారు. కావలి పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా సరఫరా చేయాలని ఆయన సిబ్బందిని ఆదేశిం చారు. మరమ్మతులు చోటుచేసుకున్నా వెంటనే చేయించాలన్నారు. తాగునీటి సరఫరాపై ఫిర్యా దులు అందకూడదని హెచ్చరించారు. కమిషనర్ వెంట మున్సిపల్ డిఇ సాయిరాం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కిసాన్ క్రాఫ్ ఫ్యాక్టరీలో పరకరాలు అద్భుతం : ఎమ్మెల్యే

పొదలకూరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త మండలంలోని ప్రభగిరిపట్నం వద్ద నిర్మించిన కిసాన్ క్రాఫ్ ఫ్యా క్టరీలో తయారవుతున్న పరికరాలను చూస్తే అద్భుతమని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కిసాన్ క్రాఫ్ ప్యాక్టరీని జనసేన, బిజేపి నాయకులతో కలిసి సందర్శించారు. ఫ్యాక్టరీ అంతా పూర్తిగా నడియాడి విభిన్న విభాగాల్లో తయారవుతున్న పరికరాల తయారీని పరిశీలించి ప్రతినిధుల నుంచి సమాచారం తెలుసుకున్నారు. పొదలకూరు ప్రాంతం నుంచి కిసాన్ క్రాఫ్ ఫ్యాక్టరీలో తయారైయ్యే ఉత్పత్తులు విదేశాలకు ఎగుమతి జరగడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఆ సంస్థ మరింత అభివృద్ధి చెంది స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. వైసిపి ఐదేళ్ళ పాలనలో వ్యవసాయంతో పాటు ఇరిగేషన్ శాఖను మూసివేసారని కానీ తాను వ్యవసాయ మంత్రిగా పని చేస్తున్న సమయంలో వథకాల అమల్లో ఏపిని దేశంలో నెంబర్ వన్‌గా నిలిపా రన్నారు. రైతులు, రైతు ప్రయోజనాల విషయంలో రాజీలేదన్నారు. టిడిపి కూటమి పాలనతో చంద్ర బాబు నాయకత్వంలో ఏపిలో రైతులకు మంచిరోజులు వచ్చాయన్నారు. 2018లో తాను వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న సమయంలోనే ఈ కంపెనీని ఇక్కడకు తీసుకొచ్చామన్నారు. ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తయిన తర్వాత 2021లో ఉత్పత్తి ప్రారంభించారు. ఇప్పుడు మంచి స్థాయిలో ఉండటం ఆనందదాయకమన్నారు. ఇప్పటి వరకు రూ. 81 కోట్లు పెట్టుబడులు, 129 మంది ఉద్యోగులతో పవర్ వీడర్లు, గ్రాస్ కట్టర్లు, స్ప్రేయ ర్లు, మినీ హార్వెస్టర్లు, వాటర్ పంప్స్ తదితర ఎన్నో పరికరాలు తయారుచేస్తున్నారు. దేశంలో 14 ఫ్యాక్ట రీలతో రైతు సంబంధిత పరికరాలు తయారుచేస్తున్న కిసాన్ క్రాఫ్ సంస్థ మరింత అభివృద్ధి సాధించాలని కోరుకుంటున్నానన్నారు. అనంతరం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి కిసాన్ క్రాప్ చైర్మన్ రవీంద్ర కుమార్ అంగర్వాల్, వైస్ ప్రెసిడెంట్ పీఎన్ సింగ్, ఇంటర్నేషనల్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ నికోలస్ గ్రాబ్లెర్, సిఈఒ చలసాని అజయ్ కుమార్‌లు ఆత్మీయ సత్కారం చేసారు.

బుచ్చిలో స్వచ్ఛత హి సేవా

బుచ్చి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పం చాయితీ కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛతాహిసేవా కార్యక్రమాలు పలు అంశాలపైన అవగాహన కల్పించారు. అనం తరం సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 17 నుండి అక్టోబర్ 1 వ తేది వరకు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు నిర్వ హించ నున్నట్లు తెలిపారు.అక్టోబర్ 2న స్వచ్ఛభారత్ దివాస్ జరపనున్నట్లు తెలిపారు.స్వభావ్‌స్వచ్ఛత,సంస్కార్ స్వచ్ఛత నినాదంతో స్వచ్ఛతాహిసేవా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.స్వచ్ఛతా హి భగదిరిలో భాగంగా తల్లిపేరుతో ఒక మొక్క నాటడం,మెప్మా,ద్వాక్రా స్వచ్ఛంధ సంస్థల ఆద్వర్యంలో స్థానిక స్వచ్ఛత కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో భాగంగా సఫాయి మిత్రులకు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బాలల సురక్ష కార్యక్రమాలు వ్యాక్సినేషన్‌డ్రైవ్, పోషకాహార పంపిణి, హెల్త్ ఇన్సూరెన్స్ నమోదుకు సహకారం ,స్కిల్ డెవలప్‌మెంట్ వర్క్‌షాపు, చివరిగా సన్మాన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

విద్యార్థులకు గణితంపై ఆసక్తి పెంచాలి



సైదాపురం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త విద్యా ర్థులకు గణితం పట్ల ఆసక్తి పెంచే విధంగా ఉపాధ్యా యుల వినూత్న పద్ధతిలో బోధన అందించాలని మం డల విద్యాశాఖాధికారులు దయా కరరావు, సుప్రియ సూచిం చారు. రాపూరు, సైదాపురం మండలాల్లోని ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న గణిత ఉపాధ్యాయులకు సైదాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం వృత్తిపరమైన శిక్షణా తరగతులు నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారులు గణితంపై పలు సూచనలు అందించారు. ఈశిక్షణా తరగతుల్లో రిసోర్సు పర్సన్లు వి.వెంకటరమణయ్య, పి.రవిలు సులభమైన పద్ధతుల్లో విద్యార్థులకు గణితబోధన ఎలాచేయాలో శిక్షణఅందించారు. ప్రధానోపాధ్యాయులు టి.వాసుదేవకుమార్, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

పక్కాగృహం ప్రారంభించిన ఎంపీడీఓ

సైదాపురం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త మండల పరిధిలోని రామ సాగరం గ్రామం నందు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద నిర్మించిన పక్కా గృహాన్ని ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ మంగళ వారం గృహప్రవేశం చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఈ భాస్కరరావు, టీడీపీ నాయకులు అమ్మినేని సుబ్రహ్మణ్యం నాయుడు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మంత్రులతో భేటీ అయిన కోటంరెడ్డి గిరిధర్

నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త నెల్లూరు రూరల్ అభివృద్ధికి మరో అడుగు ముందు కు వేస్తూ టిడిపి రూరల్ నాయకులు కోటంరెడ్డి గిరి ధర్ రెడ్డి పలువురు రాష్ట్ర మంత్రులతో భేటీ అయ్యా రు. మంగళవారం విజయవాడకు చేరుకున్న ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి జ నార్ధన్ రెడ్డిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూ ర్వకంగా కలిసి రూరల్ నియోజకవర్గం పరిధిలోని నెల్లూరు టు మూలమూడి వయా తాడిపత్రి రోడ్డు ఎంకే రోడ్డు పెనుబర్తి వయా ముద్రాసు గూడూరు రోడ్డు జిఎన్‌టి రోడ్ నెల్లూరు కృష్ణపట్నం పోర్ట్ రోడ్ సబ్జాపురం వయా గొలగమూడి రోడ్డు పరిపాలన అనుమతులు ఇచ్చి నిధులు మంజూరు చేయాలని కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కోరారు. ఆ తరువాత రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చం నాయు డుని రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జలవనరుల శాఖ మంత్రినిమ్మల రామ నా యుడుని మర్యాదపూర్వకంగా కలిసి నెల్లూరు రూ రల్ నియోజకవర్గం పరిధిలోని కొమ్మలపూడి లిఫ్ట ఇరిగేషన్ కొండ్లపూడి లిఫ్ట్ ఇరిగేషన్, దేవరపాలెం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లకు సంబంధించిన సమస్య లను వివరించి పనులను పూర్తి చేయాలని తెలి పారు. ఇరిగేషన్ కాలువలు పూడికతీతలు తూములు గేట్లకు మరమ్మత్తులకు సంబంధించిన ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ పనులను చేపటట్టాలని ఆయన వినతి పత్రం అందించారు.

నవోదయ ప్రవేశపరిక్ష దరఖాస్తు గడువు పెంపు

మర్రిపాడు,సెప్టెంబర్17ప్రభాతవార్త: జవహర్‌నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతి ప్రవేశం కొరకు నిర్వహించే ప్రవేశపరిక్షకు సెప్టెంబర్ 23వ తేదీవరకు గడువును పొడిగించారని మండలంలోని నవోదయ విద్యాలయ ప్రిన్స్‌పాల్ పి.శ్రీనివాసరావ్ తెలిపారు. ఈనెల 16వ తే దీతో దరఖాస్తు గడువు ముగియనుందని, ఎక్కువమంది విద్యార్థులు పరిక్షలు వ్రాసేందుకు సమితి ఈ నిర్ణయం తీసుకుందని వారు తెలిపారు. నెల్లూరుజిల్లాలోని 5వ తరగతి చదువుతున్న విద్యార్థులందరూ ఈ అవకాశా న్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వివరాలకు 08985007588, 6300429938 నెంబర్లను సంప్ర దించాలని ప్రిన్స్‌పాల్ తెలిపారు.

విశ్వకర్మకు ఘన నివాళులు

కోవూరు, సెప్టెంబరు 17 ప్రభాతవార్త : శ్రీకృష్ణుడు పరిపాలించిన పవిత్రమైన ద్వారక నగరాన్ని సృష్టించిన విశ్వకర్మ దైవ వడ్రంగి, దైవ శిల్పి అని , అటు వంటి విశ్వకర్మ జయంతి సందర్భంగా మంగళవారం కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి తహసీల్దార్ నిర్మలానందబాబా పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ప్రతి సంవత్సరం సూర్య భగవానుడు తన సొంత రాసి అయిన సింహ రాసిని వదిలి కన్యా రాశిలో ప్రవేశించే సమయంలో విశ్వకర్మ జయంతిని జరుపుకోవడం అనాదిగా వస్తున్న ఆచారం అన్నారు. ఇటువంటి ఆచారాలను మన ముందు తరాలకు పరిచయం చేయడం ప్రతి ఒక్కరూ ఒక బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఎలక్షన్ డిప్యూటీ తహ సీల్దార్ రవి, సర్వేయర్ శ్రీనివాసులురెడ్డి, సీనియర్ అసిస్టెంట్ కిరణ్, సుధా, జూనియర్ అసిస్టెంట్ వేమ య్య, లక్ష్మి, వీఆర్‌వో మల్లికార్జున, తదితరులు ఉన్నారు.

ఆకట్టుకున్న స్వచ్ఛత హీ సేవ ర్యాలీ

కోవూరు, సెప్టెంబరు 17 ప్రభా తవార్త : కోవూరులోని టీఎన్‌సీ కళాశాల ప్రాంగణం నుంచి స్థానిక పంచాయతీ కార్యాలయం వరకు మంగళవారం స్వచ్ఛత హీ సేవ ర్యాలీ కార్యక్రమాన్ని ఘ నంగా నిర్వహించారు. ఈ ర్యా లీలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు మాట్లాడుతూ మన ప్రియతమ జాతి పిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరిం చు కుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ స్వచ్ఛత హీ సేవ 2024 కార్యక్రమాన్ని రూపొందించిందన్నారు. ఈ నెల 17వ తేది నుంచి అక్టోబర్ 2వ తేది వరకు ప్రతి రోజూ గ్రామాల్లో ఏదొక కార్యక్రమాన్ని నిర్వహించేలా ప్రణాళిక రూపొందించడం జరి గిందన్నారు. ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటడం, పారిశుధ్య కార్మికులకు మెడికల్ క్యాం పులు ఏర్పాటు చేయడం, స్వచ్ఛ గ్రామాలుగా మార్చడం, వీటిపై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించడం వంటి కార్యక్రమాలను నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా మార్చేందుకు సహకరించాలన్నారు.ఈ ర్యాలీ కార్యక్రమంలో కోవూరు తహసీల్దార్ నిర్మలా నందబాబా, ఎంపీడీవో శ్రీహరి, సీడీపీవో జ్యోతి, ఎంపీపీ టి. పార్వతి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, గ్రామ సర్పంచ్ వై.విజయ, ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జగదీష్, మండలపార్టీ అధ్యక్షుడు మ ల్లారెడ్డి, ఎంఈవో -2 వై. చెంచులక్ష్మమ్మ, కళాశాల ప్రిన్సిపాల్ సికిందర్, ప్రధానోపాధ్యాయుడు శ్రీహరి, వివిధ పార్టీ నాయకులు నాటకరాణి వెంకట్, సుబ్బారావు, చక్రవర్తి, మధుసూదన్‌రావు, రఘు, వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శిశివకుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రాధిక, ప్రమీల, ప్రసూన, విద్యార్థులు ఉన్నారు.

ప్రధానమంత్రి జన్మదినం సందర్భంగా పండ్లు , బిస్కెట్లు పంపిణీ

కోవూరు, సెప్టెంబరు 17 ప్రభాతవార్త : భా రత ప్రధాని నరేంద్రమోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని కోవూరు భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు పి. వెం కటసుబ్బారావు ఆధ్వర్యంలో కోవూరులోని ప్రభుత్వ ఆస్ప త్రిలో రోగులకు గర్భిణీ స్త్రీలకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. మా ట్లాడుతూ భాం తదేశాన్ని ప్రపంచ స్థాయిలో అగ్రగామిగా నిలిపేందుకు చొరవ చూపుతున్న నరేంద్రమోడీ లాంటి ప్రధాని ఈ దేశానికి ఎంతో అవసరమన్నారు. జిల్లా ప్రధాన కార్య దర్శి కె. శ్రీనివాసులు, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి చక్రవర్తి, విన్నకోట బాలకృష్ణ, సీనియర్ పార్టీ నాయకులు శ్రీహరి, బ్రహ్మేంద్ర, వంశీకృష్ణ, రాజు, ఉన్నారు.

టిడిపి అగ్రనేతల్ని కలిసిన మాలేపాటి సుబ్బానాయుడు

కావలి, సెప్టెంబరు 17 ప్రభాతవార్త రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి పొం గూరు నారాయణను మంగళవారం విజయవాడలోని ఆయన స్వగృ హంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కావలి నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ మా లేపాటి సుబ్బానాయుడు కలి శారు. కావలి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ స్థితిగతులపై చర్చించారు. మంత్రి నారాయణను దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు. ఆయనతో చాలాసేపు సుదీర్ఘంగా ముచ్చ టించారు. మాలేపాటి వెంట టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, టిడిపి నేత కంచర్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.
రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసులను కలిసిన మాలేపాటి...తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసులను మంగళగిరిలోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు,కావలి నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను దుశ్శాలువతో సత్కరించారు. కావలి నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు గురించి మాలేపాటి వివరించారు. మాలేపాటితో పాటు టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు మన్నవ రవిచంద్ర, టిడిపి నాయకులు కంచర్ల కృష్ణ తదితర నేతలు పాల్గొన్నారు.
టిడిపి ఎమ్మెల్సీ పంచమర్తి అనూరాధను కలిసిన మాలేపాటి...టిడిపి ఎమ్మెల్సీ పంచమర్తి అనూరాధను టిడిపి కేంద్ర కార్యాలయం మంగళగిరిలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. మాలేపాటి వెంట టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర పాల్గొన్నారు. ఇద్దరు కావలి నియోజకవర్గ పరిస్థితులపై ఆమెకు తెలిపారు. టిడిపి నేతలు కంచర్ల కృష్ణ, వై.గోపీచంద్‌లు పాల్గొన్నారు.
టిడిపి నేతలు వరిటాల శ్రీరామ్, మాజీ స్పీకర్ షరీఫ్, కుమార్ చౌదరి, వేమూరి రవిలను కలిసిన మాలేపాటి...ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ వరిటాల శ్రీరామ్, మాజీ స్పీకర్ షరీఫ్, జోన్ 4,జోన్ 5 ప్రోగ్రాం కోఆర్డినేటర్ కుమార్ చౌదరి, టిడిపి ఎన్‌ఆర్‌టి కోఆర్టినేటర్ వేమూరి రవి తదితర నేతల్ని టిడిపి రాష్ట్ర ఉపా ధ్యక్షులు, కావలి నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు కలిశారు. కావలి నియోజకవర్గ పరిస్థితులపై ఆయన వారితో మాట్లాడారు. మాలేపాటి వెంట టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు మన్నవ రవిచంద్ర, కంచర్ల కృష్ణ, వై.గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు. మాలేపాటి సుడిగాలిలా టిడిపి అగ్రనేతల్ని కలిసిన విషయం రాజకీయ చర్చనీయాంశానికి దారితీసింది.

కోతి చేష్టలకు ఆర్‌టిసి డ్రైవర్ బలి

కోవూరు సెప్టెంబర్ 17 ప్రభాతవార్త ఆర్టీ బస్సు అద్దం మార్చుకునేందుకు 3 వందల కిలోమీటర్లు పైగా ప్ర యాణించి జోనల్ వర్క్‌షాపు కు చేరుకొని తీరా అద్దం పని పూర్తి అ య్యే లోగా సంబందిత ఆర్టీబ స్సు డ్రైవర్ కోతులు చేసిన చేష్టలకు అక్కడిక్కడే తీవ్రంగా గాయపడి మృ తి చెందిన సంఘటన పొట్టి శ్రీరాము లు నెల్లూరు జిల్లా కోవూరు మండలం పడుగుపాడు పం చాయితీ పరిధిలోని ఆర్టిసి జోనల్ వర్క్ షాపులో మంగళ వారం చోటు చేసుకుంది.కోవూరు ఎస్‌ఐ రంగనాద్ ఇచ్చిన సమాచారం మేరకు తిరుపతి జిల్లా నారాయణ వనం కృష్ణం రాజు వారి కండ్రికకు చెందిన మావూరు శ్రీనివాసులు (61) పుత్తూరు ఆర్టీసి డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు మంగళవారం ఉదయం 9 గంటలకు ఆర్టీసు బస్సు అద్దం మార్చుకునేందు పుత్తూరు నుండి కోవూరు మండలం పడుగుపాడులో ఉన్న ఆర్టీసి జోనల్ వర్క్‌షాపులకు బయలు దేరాడు. మధ్యహ్నాం 2 .45 నిమిషాలకు ఆర్టీసి జోనల్ వర్కషాపులకు బస్సు చేరింది. అద్దం పనులు చేస్తున్న నేపద్యంలో డ్రైవర్ శ్రీనివాసులు జోనల్ వర్కషాపు ప్రాంగణంలో ఉన్న చెట్టుకింద కాసేపు విశ్రాంతి తీసుకునేందుకు ఉపక్రమించాడు.ఈలోగా చెట్టుపైన ఉన్న కోతులు బాగా ఎండిన కొమ్మపై పడి గంతులు వేయడంతో కొమ్మ విరిగి సరిగా శ్రీనివాసులు తలపై పడింది.తీవ్ర గాయాలు పాలైన శ్రీనివాసులు అక్కడిక్కడే మృతి చెందాడు.ఈ మేరకు సమాచారం తెలుసుకున్న కోవూరు ఎస్‌ఐ రంగనాద్‌గౌడ్ సం ఘటనా స్థలంలో ఉన్న మృతదేహాన్ని పరిసరాలను పరిశీలించాడు. ఈమేరకు అక్కడ జరిగిన సంఘ టనను ఆర్టీసి కార్మికుల ద్వారా తెలుసుకున్నాడు.ఈమేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టు మా ర్టరంకి తరలించారు.ఈ సందర్భంగా తోటి కార్మికులు కోతులు ఎంత పనిచేశాయని ఆవేదన చెందారు.

జిల్లాల్లో జర్నలిస్టుల సంక్షేమానికి సంపూర్ణ కృషి చేస్తా

నెల్లూరు కార్పొరేషన్,సెప్టెంబర్ 17,ప్రభాతవార్త :మహాసభకు జిల్లాలోని అన్ని యూనియన్ల ప్రతినిధులు హాజరు యూనియన్లు జేఏసీగా ఏర్పడి జర్న లిస్టుల సంక్షేమానికి పనిచేద్దాం మహాసభలో ముక తకంఠంగా పిలుపునిచ్చిన యూనియన్ల ప్రతినిధులు వరద బాధితులకు అండగా నిలుస్తామని యూని యన్ ప్రతినిధులు ప్రకటన జిల్లాలో జర్నలిస్టుల సంక్షేమానికి సంపూర్ణ కృషి చేస్తానని జిల్లా సమా చార,పౌర సంబంధాల శాఖ అధికారి సదారావు పేర్కొన్నారు.మంగళవారం నగరంలోని టౌన్ హాల్ లో ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్స్ యూ నియన్ జిల్లా అధ్యక్షులు ఉడతా రామకృష్ణ అధ్యక్ష తన రాష్ట్ర నాయకులు ఉడతా శరత్ కుమార్ అతిథు లను ఆహ్వా నించగా4వ జిల్లా మహాసభ అట్టహాసం గా సాగింది.ఈ సమావేశానికి డీడీ సదారావు ము ఖ్య అతిథిగా,ప్రత్యేక ఆహ్వానితులుగా ఏపీఈజేయూ రాష్ట్ర కన్వీనర్ మేకపాటి మాల్యాద్రి నాయుడు .గౌరవాధ్యక్షులు వేల్పులశేషాచలపతి,గౌరవ సల హాదారులు గుండాల ప్రతాప్ రెడ్డి,పాల్గొన్నారు.

పోరాటాలకు సంసిద్ధం:మేకపాటి మాల్యాద్రి : ఏపీఈజేయూ రాష్ట్ర కన్వీనర్ మేకపాటి మాల్యాద్రి నాయుడు మాట్లాడుతూ తమ యూనియన్ స్థానిక పత్రికల సంపాదకులు,జర్నలిస్టుల సమస్యల పై నిరంతరం పోరాటం చేస్తునే ఉన్నామని పేర్కొ న్నా రు.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు,అక్రిటిటేషన్ల కోసం తమ యూనియన్ రాష్ట్ర వ్యాప్తంగా రాజీలేని పోరా టాలు చేస్తుందని స్పష్టం చేశారు.త్వరలోనే రాష్ట్రం లోని అన్ని జిల్లాలలో నూతన కమిటీలు ప్రకటి స్తామని వెల్లడించారు.

కలిసికట్టుగా పనిచేయాలి:శేషా చలపతి యూనియ న్ గౌరవాధ్యక్షులు వేల్పుల శేషాచలపతి మాట్లా డుతూ జిల్లాలోని జర్నలిస్టుల సంక్షేమానికి కలిసి కట్టుగా పని చేయాలని సూచించారు.జర్నలిస్టుల అందుకునేందుకు తన వద్ద ఒక ట్రస్ట్ ఉందని దాని ద్వారా నిధులుసమీకరించి,అనారోగ్యసమస్యల వల న ఆర్థికంగా ఇబ్బందులలో ఉండే సంపాదకులు ,జ ర్నలిస్టులకుటుంబాలనుఆదుకోవాలని సూచించారు.

ఏకతాటిపైకి రావడం శుభ పరిమాణం ప్రతాప్ రెడ్డి:యూనియన్ గౌరవ సలహాదారులు ఉగండాల ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలలో ఉన్న యూని యన్లన్నీ ఏకతాటిపైకి రావడం శుభ పరిణామమని అన్నారు.యూనియన్లన్నీ కలిసి కట్టుగా జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు.

యూనియన్ల జేఏసీగా ఏర్పడాలి:శివకుమార్ పిలుపు ఏపీఈజేయూ 4వ జిల్లా మహాసభ ప్రధా న ఉద్దేశం యూనియన్ల జేఏసీగా ఏర్పడేందుకే అని ఏపీఈజేయూ నూతన జిల్లా అధ్యక్షులు గట్టుపల్లి శివకుమార్ స్పష్టం చేశారు.తమ దృష్టికి వచ్చే స్థా నిక పత్రికల సంపాదకులు,జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని వెల్లడిం చారు.యూనియన్ల జేఏసీగా ఏర్పడితే జర్నలిస్టుల సంక్షేమంలో మెరుగైన ఫలితాలు వస్తాయని, అంద రూ కలిసి త్వరలోనే ఓ వేదిక మీద జేఏసీ ఏర్పా టుకు కృషి చేద్దామని వెల్లడించారు

యూనియన్ నాయకులు మాట్లాడుతూ: ఏపీఈజే యూ 4వ జిల్లా మహాసభకు విచ్చేసిన పలు యూ నియన్ల నాయకులు ప్రసంగించారు.ఏపీడబ్ల్యూజే ఎఫ్ జిల్లా అధ్యక్షులు పీ.బాలకృష్ణ,జాప్ జిల్లా అధ్య క్షులు డీ,నరేష్ కుమార్,ఏపీజెయూ రాష్ట్ర ధ్రాన కార్యదర్శి జీ.శేఖర్ బాబు,ఏపీజేఎఫ్ జిల్లా అధ్యక్ష లు ఎస్.శ్రీనివాసులు,ఎపీఎంఎఫ్ జిల్